# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక

CONTACT
9948686969
9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :శుక్రవారం 25 ఏప్రిల్ 2025 DIGITAL EDITION


## కేసీఆర్ కోసం ఎదురుచూస్తున్న జనం

ప్రజా గొంతుక డెస్క్ భారత రాష్ట్ర సమితి ఫిరాయింపు ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ కు దాదాపుగా హ్యాండిచ్చేశారు. కేసీఆర్, బీఆర్ఎస్ కు అనుకూలంగా ఆయన మాట్లాడుతున్నారు.భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభ సక్సెస్ అవుతుందని ప్రకటించారు. కేసీఆర్ రాక కోసం జనం ఎదురు చూస్తున్నారని ఆయన అంటున్నారు. బహిరంగసభకు పెద్ద ఎత్తున వస్తారని చెప్పుకొచ్చారు. అదే సమయంలో ఐఏఎస్ స్మితా సభర్వాల్కు ఆయన మద్దతు పలికారు. కంచ గచ్చిబౌలి విషయంలో స్మితా సభర్వాల్ చేసిన పోస్టులో తేడా ఏమీ లేదన్నారు. ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఆమె పోస్టు చేయలేదని చెప్పుకొచ్చారు.





## తెలంగాణ పోలీసుశాఖను అభినందించిన సీఎం

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ పోలీసుశాఖను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఇండియా జస్టిస్ రిపోర్ట్ – 2025 లో తెలంగాణ పోలీస్ శాఖ దేశంలో ప్రథమ స్థానంలో నిలిచిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి, డెప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పోలీసు అధికారులను అభినందించారు.సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర డీజీపీ జితేందర్, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి కలిసి ఇండియా జస్టిస్ రిపోర్ట్‌లోని అంశాలను వివరించారు.

## ముస్లింలకు అసదుద్దీన్ ఒవైసీ పిలుపు



ప్రజా గొంతుక డెస్క్ పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ముస్లింలకు కీలక పిలుపునిచ్చారు. ఉగ్రవాదాన్ని ఖండిస్తున్నామనే సందేశాన్ని పంపడానికి శుక్రవారం మసీదులకు ప్రార్ధనలకు వెళ్లే సమయంలో ముస్లింలు తమ చేతులకు నల్ల రిబ్బన్ లేదా బ్యాండ్ ధరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నన్ను కళాకారిణిగా చూడండి..



ప్రజా గొంతుక డెస్క్ ఇమాన్వీ స్పందించారు. పాకిస్తాన్ ఆర్మీతో తన కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు. తనది కూడా భారత రక్తమేనంటూ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ సుధీర్ఘ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో..' ముందుగా.. పహల్గామ్ ఉగ్రదాడిలో చనిపోయిన వారికి నా ప్రగాఢ సంతాపం. నేను ఈ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. నాపై వస్తున్న పుకార్ల గురించి కూడా మాట్లాడాలనుకుంటున్నాను. మా ఇంట్లో వాళ్లకు ఎవ్వరికీ పాకిస్తాన్ ఆర్మీతో ఎలాంటి సంబంధం లేదు. సోషల్ మీడియా, మీడియాలో నాపై తప్పుడు ప్రచారం జరుగుతోంది. నేను ఇండియన్ అమెరికన్‌ని. హిందీ, తెలుగు, గుజరాతి, ఇంగ్లీష్ భాషలు మాట్లాడతాను. నేను లాస్ ఏంజిల్స్‌లో పుట్టాను. మా అమ్మానాన్న యుక్త వయస్సులో ఉన్నపుడే అమెరికాకు వచ్చేశారు. నేను చదివింది మొత్తం అమెరికాలోనే.. నటన, కొరియోగ్రఫీ, డ్యాన్స్ శిక్షణ కూడా అమెరికాలోనే తీసుకున్నాను. ఇండియన్ సినిమాలో పని చేసే అవకాశం వచ్చినందుకు సంతోషిస్తున్నాను. ఇండియన్ సినిమా ప్రభావం నా జీవితంపై చాలా ఉంది. నాది కూడా భారత రక్తమే. మీడియాను, సోషల్ మీడియాను అందరినీ కలపడానికి వాడండి.. విడగొట్టడానికి కాదు' అంటూ మండిపడ్డారు.

## 14 మంది మావోయిస్టులు లొంగుబాటు

ప్రజా గొంతుక డెస్క్ మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. వరంగల్ పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో గురువారం మల్టీ జోన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో 14 మంది మావోయిస్టులు లొంగుపోయారు.వీరిలో ఇద్దరు ఏరియా కమిటీ సభ్యులు కాగా 12మంది మిలీషియన్ సభ్యులు. వీరిలో 13 మంది ఛత్తీస్‌గఢ్, ఒకరు తెలంగాణకు చెందినవారు ఉన్నారు. లొంగిపోయిన వారికి రూ.25వేల చొప్పున రివార్డు అందజేశారు. అలాగే కర్రెగుట్ట ఆపరేషన్‌కు తెలంగాణ పోలీసుల ప్రమేయం లేదని ఐజీ తెలిపారు.




## స్కూటీలు, బంగారం ఇస్తామని కాంగ్రెస్ మోసం..



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వరంగల్ జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆమె ఓరుగల్లులోని భద్రకాళి అమ్మవారినిదర్శించుకున్నారు.ఎల్కతుర్తి లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆపై మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ..తెలంగాణ ఉనికిని కోల్పోతున్న సమయంలో కేసీఆర్ పిడికిలి బిగించి తెలంగాణ ఉద్యమంతో అందరినీ ఒక్క తాటికి పైకి తెచ్చి తెలంగాణ ను ఉనికి కాపాడాడన్నారు. 2001లో కేసీఆర్ పెట్టిన తెలంగాణ పార్టీ టిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తిచేసుకుందని తెలిపారు. వరంగల్ గడ్డ అంటే ఉద్యమాల గడ్డని, తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిందని.. వరంగల్ లో సభ పడితే విదేశాల్లో ఉన్న వాళ్ళు కూడా వచ్చి మద్దతు తెలిపారని గుర్తు చేసారు.ఇక ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపిల్లల్ని మోసం చేసిందని.. స్కూటీలు ఇస్తామని విద్యార్థులు మోసం చేసారని అన్నారు. అలాగే బంగారం ఇస్తామని చెప్పి మహిళలను మోసం చేసారని తెలిపారు. ఇలా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలంటే మహిళలు సభకు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. తెలంగాణ తలపై కాళేశ్వరం నిర్మించి రైతన్నకు మరోసారి ఇచ్చిన కేసీఆర్ కు మద్దతుగా రైతన్నలు పెద్ద ఎత్తున సభలో పాల్గొనలన్నారు.

# ఇంటర్మీడియట్ పాలితల్లో రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంక్ సాధించిన ఇర్ఫాన్ అనే విద్యార్థి...

టిపిసిసి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24 (ప్రజా గొంతుక):



తెలంగాణ రాష్ట్రంలో బుధవారం వెలువడిన ఇంటర్మీడియట్ పాలితల్లో రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు సాధించిన గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రానికి చెందిన స్వర్గీయ కటిక దౌలత్ పాషా కుమారుడు ఇర్ఫాన్ విద్యార్థి మొదటి సంవత్సరం ఎంపీసీ 468/470 మార్కులు సాధించి ధరూర్ పేరును రాష్ట్ర స్థాయిలో నిలిపిన విద్యార్థి ఇర్ఫాన్ ను టిపిసిసి గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి మరియు సీనియర్ రిపోర్టర్ రవి కుమార్, నిరాజ్,జూనైద్,రాజు శాలువా కప్పి స్వీట్ తినిపించి అభినందించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే లక్ష్యంతో చదువుతో పాటు ఇతర రంగాలలో నైపుణ్యాన్ని కలిగి ఉండాలని, చిన్న వయసులో తమ తల్లిదండ్రుల ఎంతో కష్టపడి ఉన్నత చదువులు చదివించి తమ పిల్లలు మంచి గుర్తింపు పొందాలనే సంకల్పం నిజం చేసేందుకు ప్రతి విద్యార్థి ప్రయత్నం చేయాలని, చెడు అలవాట్లకు బానిసలై చిన్న వయసులో జీవితాలను నాశనం చేసుకోవద్దని ప్రతి ఒక్కరూ ఇర్ఫాన్ వంటి విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థిని వారి తల్లిదండ్రులను ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## ప్రారంభమైన వేసవి క్రీడా శిబిరం

మానసికోల్లాసానికి, శరీర దృఢత్వానికి క్రీడలు దోహదం చేస్తాయని, క్రీడా శిబిరానికి హాజరై వేసవి సెలవులను సద్వినియోగ పరచుకోవాలని మండల నోడల్ అధికారి నరేష్ అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమరవాయి నందు 30 రోజుల క్రీడా శిబిరాన్ని నేడు ప్రారంభించారు. ప్రతి రోజూ ఉదయం రెండు గంటల పాటు ఫుట్ బాల్, హాకీ, హ్యాండ్ బాల్ మరియు చదరంగ క్రీడలలో శిక్షణ ఇవ్వబడుతుందని శిక్షకుడు వ్యాయామ ఉపాధ్యాయుడు ఆనంద్ కుమార్ అన్నారు.

# భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించింది

జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ మల్దకల్ (ప్రజా గొంతుక)

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని, రైతులు దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని జిల్లా కలెక్టర్ బి. యం సంతోష్ తెలిపారు.జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో నిర్వహించిన భూ భారతి చట్టం-2025 అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ బి. ఎం సంతోష్ పాల్గొని,చట్టం మరియు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించిందన్నారు. ఎంతో మందిమేధావులు,అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేశారని వివరించారు. భూ పరిపాలన వ్యవస్థ అనేక దశల్లో అభివృద్ధి చెందిందని,గతంలో జరిగిన కొన్ని చట్టాలు, సర్వేలు, పాస్‌బుక్‌లు, ఆర్.ఓ.ఆర్ చట్టం వంటి చర్యలను గుర్తుచేశారు.ధరణి పోర్టల్‌లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభించనున్నదని తెలిపారు.ఈ చట్టాన్ని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు.చట్టం రూపొందించే సమయంలో రైతుల సంక్షేమం కోసం వారి సమస్యలను ప్రస్తావించి, అభిప్రాయాలను చట్టంలో ప్రతిబింబించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. గతంలో ధరణి ద్వారా మన జిల్లా టాప్ 5లో ఉండగా,భూ భారతి చట్టంతో ప్రక్రియలు త్వరగా పూర్తి అవుతాయని తెలిపారు.ధరణిలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునేందుకు 33 మాడ్యూల్స్ పొందుపరచారని, దీనివల్ల ఏ సమస్యకు ఏ మాడ్యూల్‌లో దరఖాస్తు చేయాలో రైతులకు అర్థమయ్యేది కాదని అన్నారు. భూభారతిలో 6 మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభమైన దరఖాస్తు ప్రక్రియ ఉంటుందని వివరించారు.భూ భారతి చట్టంలో తహసిల్దార్ స్థాయి నుండి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలను పరిష్కరించే అప్పీల్ వ్యవస్థను వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు.ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడిందని,భూమి రిజిస్ట్రేషన్,మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు.వార సత్వంగా వస్తున్న యజమానులకు పేరు మార్పులు చేయవచ్చని తెలిపారు.పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు.ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు.గడువు తర్వాత ఆటోమేటిక్ గా మూటేషన్ జరుగుతుందని అన్నారు.మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని,దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదని అన్నారు.గ్రామ స్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలు త్వరగా పరిష్కరించడానికి అవకాశం కల్పిస్తామన్నారు.రాబోయే రోజులలో భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు కృషి చేస్తారని తెలిపారు.భూమి హక్కుల రక్షణకు భూ భారతి చట్టం ఉపయోగకరమైందని,రైతులు దీన్ని అర్థం చేసుకుని ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస రావు, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, తహసిల్దార్ షాహిద బేగం, ఏవో రాజశేఖర్, ప్రజాప్రతినిధులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.





## కెసిఆర్ ఇప్పటికైనా ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పు

వలిగొండ ఏప్రిల్ 24 ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడి త్యాగాలు చేసిన ఉద్యమకారులను గతంలో మర్చిపోయిన మాట వాస్తవమేనని కానీ వారిని గుర్తించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని కెసిఆర్ 27న జరిగే ప్లీనరీలో.ప్రకటించాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగీశెట్టి క్రిస్టఫర్ అన్నారు ఉద్యమకారుల త్యాగాలతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఉద్యమకారులను అమరులను 10 సంవత్సరాల కాలంలో అనేక రకాలుగా అవమానాలు గురి చేశారని అలాంటి తప్పిదం మళ్లీ జరగనివ్వమని టిఆర్ఎస్ పార్టీ అధికారంలో రాగానే వెంటనే నెలరోజుల్లో ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటిస్తే అధికారంలోకి వస్తుండొచ్చు అని కానీ మళ్ళీ ఆయన విర్రవీగి ఉద్యమకారుల గురించి ప్రకటన చేయకపోతే మరో 20 సంవత్సరాలు అయినా అధికారంలోకి రావడం కల. కల.లాగానే మిగిలిపోతుందని ఆయన అన్నారు. కెసిఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించింది కూడా ఉద్యమకారులు అనే సంగతి గుర్తించుకోవాలని అన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ ఉద్యమకారుల పట్ల నిర్లక్ష్యం చేసినందుకు తప్పును ఒప్పుకుంటూ ఉద్యమకారులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు

# ఇంటర్ ఫలితాల్లో కేజీబీవీ విద్యార్థినుల సత్తా


అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినిలను శాలువాతో సత్కరించి అభినందించిన డిఇఓ రమేష్ కుమార్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-



ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన నాగర్ కర్నూల్ జిల్లాలోని 6 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో జూనియర్ కళాశాలల విద్యార్థినిలను నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈఓ రమేష్ కుమార్ గురువారం శాలువాతో సన్మానించి అభినందించారు.డిఇఓ రమేష్ కుమార్ విద్యార్థులను అభినందించి, ఉన్నత చదువులపై పలు సలహాలుసూచనలు ఇచ్చారు. భవిష్యతలో కూడా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. (మార్చి 2025) ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో నాగర్ కర్నూల్ జిల్లాలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) విద్యార్థినులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారని డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో బైపిసిలో కేజీబీవీ చారకొండ విద్యార్థిని యం. శ్రావణి 1000 మార్కులకు 975 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి లో 16వ స్థానంలో నిలిచింది.ఎంపీసీలో నాగర్ కర్నూల్ కేజీబీవీ విద్యార్థిని పి. కృష్ణవేణి 943/1000 మార్కులు సాధించింది. సీఈసీలో కేజీబీవీ తెలకపల్లి విద్యార్థిని బి. దివ్య 941/1000, ఎంపీహెచ్‌డబ్ల్యూలో కేజీబీవీ కల్వకుర్తి విద్యార్థిని పి హేమలత 966/1000 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు.ప్రథమ సంవత్సరం ఫలితాలలోనూ కేజీబీవీ విద్యార్థినులు సత్తాచాటారు. ఎంపీసీలో కేజీబీవీ కొల్లాపూర్ విద్యార్థిని బి. అనూష 470 మార్కులకు 462, బైపీసీలో కేజీబీవీ నాగర్ కర్నూల్ విద్యార్థిని జి. విజయ 440 మార్కులకు 433, సీఈసీలో కేజీబీవీ బిజినపల్లి విద్యార్థిని ఆర్. పుష్ప 500 మార్కులకు 467 మరియు ఎంపీహెచ్‌డబ్ల్యూలో కేజీబీవీ తెలకపల్లి విద్యార్థిని యం. అనూష 500 మార్కులకు 492 మార్కులు సాధించారు. మొత్తం జిల్లాలోని 11 కేజీబీవీ కళాశాలల్లో ప్రథమ సంవత్సరంలో 556 మంది విద్యార్థినులు పరీక్షకు హాజరుకాగా 409 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 527 మంది విద్యార్థినులు హాజరుకాగా 441 మంది ఉత్తీర్ణత సాధించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను జిల్లా విద్యాశాఖాధికారి ఏ రమేష్ కుమార్ ప్రత్యేకంగా విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్ల ప్రత్యేక అధికారుల సమక్షంలో శాలువాతో సత్కరించి అభినందించారు.విద్యార్థినిలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత చదువులు చదివించాలని, విద్యార్థినిలకు మంచి భవిష్యత్తు ఉంటుందని, తొందరపడి పెళ్లిళ్లు చేసి బాలికల జీవితాలను నాశనం చేయకండనిడిఇఓ రమేష్ కుమార్ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గణాంక అధికారి మర్పల్లి మధుసూదన్ రెడ్డి,జిసిడిఓ శోభారాణి, సమగ్ర శిక్ష అభియాన్ కార్యాలయ పర్యవేక్షకులు సుజాత, సీనియర్ అసిస్టెంట్ తిరుపతమ్మ, ప్రత్యేక అధికారులు మంజుల, హసీనా, రమాదేవి, సుమిత్ర, నారాయణమ్మ, ఆయా కేజీబీవీల ఉపాధ్యాయులు, విద్యార్థినిల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ సేవ ఫౌండేషన్ లో పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో లిఆదరణ సేవా ఫౌండేషన్ లొ గుండె పాగా జి.ఎస్ బెంజిమెన్ గారి చిన్న కుమార్తె శ్రీమతి రామిరెడ్డి విజయలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి కేక్ కటింగ్ పండ్లు స్వీట్లు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి భోజనం అందజేసిన విజయ కి ప్రత్యేక ధన్యవాదాలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి

## వరి గడ్డితో వెళుతున్న ట్రాక్టర్ తగిలి క్రిందపడిన విగ్రహం...

గతంలో కూడా అనేక సందర్భాలలో వరి గడ్డి ట్రాక్టర్లతో క్రింద పడిన విగ్రహాలు, సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్న పట్టణ ప్రజలు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24 (ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ మార్గ్ లో వాహీద్ మొబైల్ షాప్ ముందు వరిగడ్డితో వెళుతున్న ట్రాక్టర్ విగ్రహానికి తగిలి పూర్తిగా కింద పడడం జరిగింది. వరిగడ్డి ట్రాక్టర్లు ఎక్కువ మొత్తంలో వరిగడ్డిని తీసుకురావడంతో ఈ వాహనాలు పట్టణంలో రావడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు, ఈ వరి గడ్డి ట్రాక్టర్ల వల్ల గతంలో మరియు ఈరోజు వరిగడ్డి ట్రాక్టర్ విగ్రహానికి తగిలి దిమ్మె విరిగి విగ్రహం కూలి పడడం జరిగింది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధిక లోడుతో వస్తున్న వరి గడ్డి ట్రాక్టర్లను ఔటర్ రింగ్ రోడ్డు వైపు దారి మళ్లించి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు సంబంధిత శాఖ అధికారులకు కోరుతున్నారు. మున్సిపల్ అధికారుల స్పందించి అట్టి విగ్రహాన్ని సరి చేయాల్సిందిగా కోరుతున్నారు.

## నాలాల పూడిక తీసే పనులు తొందరగా పూర్తి చేయాలి

– కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ
ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 చింతల్ డివిజన్ లో గల రంగా నగర్ లో నాలాను ఏఈ అశోక్ నాక్ ఏఈ నాగరాజు స్థానిక నాయకులతో కలిసి నాలా డి స్లైడింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాలా చెత్త మట్టి పేరుకోపోవడంతో డ్రైనేజి లైన్ అన్ని జామ్ అవుతున్నాయి కాబట్టి నాలా పూర్తిగా క్లీన్ చేయాలనీ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమం లో రంగా నగర్ సంక్షేమ సంఘము అధ్యక్షులు వరప్రసాద్, రాఘవులు ,రాంప్రసాద్ , నర్సయ్య, రెడ్డి పద్మ, లక్ష్మి నర్సయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకాకంగా రేషన్ కార్డ్స్ సర్వే చేస్తున్న మద్దికుంట గ్రామ పంచాయతీ. కార్యదర్శి. బండి నరేష్.


ప్రజాగొంతుక. కామారెడ్డి. /రామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్.



కామారెడ్డి జిల్లా. రామారెడ్డి మండలం. మద్దికుంట గ్రామం లో. రేషన్ కార్డ్స్ ప్రతి పేదవాడికి. అందేలా. గ్రామ పంచాయతీ కార్యదర్శి. బండి. నరేష్. లబ్ధిదారుల వివరాలు. సరిగ్గా తెలుసుకొని. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితితులు. తెలుసు కొని. ఆన్లైన్ చేస్తున్నారు. దాదాపు. సెవెంటీ శాతం పూర్తి అయినట్టు తెలిపారు.

## నేషనల్ పంచాయతీ రాజ్ డే...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24 ( ప్రజా గొంతుక):



నేడు 24/04/2025 నేషనల్ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా.. భారతదేశం అంతట ప్రజల శ్రేయస్సు కోసం బలమైన పంచాయితీ మౌలిక సదుపాయాలను నిర్మించడానికి కృషిచేసిన వారి అందరికీ ఇవే మా శుభాకాంక్షలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కౌసర్ బేగ్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు గద్వాల 29వ వార్డు.

## రజతోత్సవమా. రక్తదాహమా..?

సంగిశెట్టి క్రిస్టఫర్ వలిగొండ ఏప్రిల్ 24. ప్రజా గొంతుక ప్రతినిధి.



అమరుల త్యాగాలను అడ్డుపెట్టుకుని అధికారం సంపాదించి, దశాబ్ద కాలం పాటు తెలంగాణ ప్రజల రక్త మాంసాల లను పీక్కుతిని నిర్మించుకున్న అద్దాల మేడల్లో కులుకు తున్నందుకా రజతోత్సవం దేనికని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు ఆయన గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను, అమరుల ఆశయాలను తుంగలో తొక్కి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగాలకు సైతం సిద్ధపడిన ఉద్యమకారుల గొంతులను నులిమేసి, అక్రమ కేసులతో జైల్లో నిర్బంధించినందుకా రజతోత్సవం.. అని ఆయన ఎద్దేవా చేశారు. గత తప్పిదాలను ఒప్పుకొని ఏప్రిల్ 27.న.జరిగే సభలో ఉద్యమకారులను గుర్తించకపోవడం తప్పిదమేనని ఒప్పుకొని క్షమాపణ చెప్పి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పాలి కానీ విర్రవీగి ఉద్యమకారుల గురించి ప్రకటన చేయకపోతే మరో 20 సంవత్సరాల పాటు అధికారంలోకి రావడం కల కల.లాగానే మిగిలిపోతుంది క్రిస్టఫర్ హెచ్చరించారు.

## చలో వరంగల్ సభకు...

వచ్చే కార్యకర్తలకు భోజనం ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించిన,
గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24 (ప్రజా గొంతుక ):



ఈ నెల 27వ తేదీన వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు గద్వాల నియోజకవర్గం నుంచివచ్చేనాయకులు,కార్యకర్తలకు భోజనం ఏర్పాటు కోసం స్థలాన్ని పాలమాకుల బైపాస్ దగ్గర చిన్న జీయర్ స్వామి ఆశ్రమం ఎదురుగా,ఉన్న స్థలాన్ని పార్టీ నాయకులతో కలిసి,తనే స్వయంగా వెళ్ళి పరిశీలించారు ఈ సందర్భంగా సభ రోజు అక్కడకు చేరుకునే కార్యకర్తలకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం మరియు ఇబ్బంది లేకుండా చూడాలని పార్టీ నాయకులు సూచించారు.వీరితో పాటు,చక్రిదర్ రావు,పాతపాలెం శ్రీనివాస్ గౌడ్,మోనేష్,వెంకటేష్ నాయుడు,రాజునాయుడు,రాయపురం వీరేష్,శ్రీ రాములు,మరియు తదితరులు ఉన్నారు.

## ప్రారంభమైన వేసవి క్రీడా శిబిరం...

నోడల్ అధికారి నరేష్ కుమార్, జిల్లా పరిషత్ స్కూల్ అమరవాయి,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24 (ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని అమరవాయి గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ లో విద్యార్థులకు మానసికోల్లాసానికి, శరీర దృఢత్వానికి క్రీడలు దోహదం చేస్తాయని, క్రీడా శిబిరానికి హాజరై వేసవి సెలవులను సద్వినియోగ పరచుకోవాలని మండల నోడల్ అధికారి నరేష్ అన్నారు.ఇది 30 రోజుల క్రీడా శిబిరాన్ని నేడు ప్రారంభించారు. ప్రతి రోజూ ఉదయం రెండు గంటల పాటు ఫుట్ బాల్, హాకీ, హ్యాండ్ బాల్ మరియు చదరంగ క్రీడలలో శిక్షణ ఇవ్వబడుతుందని శిక్షకుడు వ్యాయామ ఉపాధ్యాయుడు ఆనంద్ కుమార్ అన్నారు.



## మండలంలో పలు శుభకార్యాలకు హాజరైనమండలకాంగ్రెస్‌నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు







మధిర మండల పరిధిలో రొంపిమల్ల గ్రామానికి చెందిన గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాసరావు సునీత దంపతుల కుమార్తెలు నికిత శ్రీ భవ్య శ్రీ నూతన వస్త్ర అలంకరణ వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించి తదనంతరం జిలుగుమాడు గ్రామానికి చెందిన దేవినేని పుల్లయ్య అరుణ కుమారి దంపతుల కుమారుడు మహేష్ వెంకటరాశి ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ తదనంతరం వంగవీటి గ్రామానికి చెందిన బొల్లె పోగు బాబురావు కుమారి దంపతుల కుమారుడు అభిలాష్ అభినయ కుమార్తె త్రివేణి ప్రమోద్ ల వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించినారుఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల కిసాన్ సెల్లు అధ్యక్షులు ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర రెడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్ర ఉద్దండయ్య యన్నం కోటేశ్వరావురజిని తిరువేదుల రమేష్ కరివేద రాంబాబు మాజీ సర్పంచి మదార్ సాహెబ్ కొంగర వెంకటేశ్వరరావు ఓబుల లక్ష్మారెడ్డి దర్శి తిరుపతిరావు దర్శి ప్రభాకర్( తాపీ మేస్త్రి) కోట దేవిడ్ పగిడిపల్లి దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో గురుకులాలలో ఉండే విద్యార్థులకు అంబులెన్స్ పెట్టండి

ఆరోగ్యమైన పరిస్థితులకు అంబులెన్స్ విద్యార్థులకు ఉండాల్సిందే అంటున్నారు తల్లిదండ్రులు, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24( ప్రజా గొంతుక ):






తెలంగాణ రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో ఆరోగ్య పరిస్థితుల పైన ప్రతి పాఠశాలకు ఒక అంబులెన్స్ పెట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులుఅంటున్నారు.తెలంగాణ రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు ఊరి చివరలో ఉండడం వలన రాత్రిపూట సమయంలో విద్యార్థులకు ఆరోగ్య పరిస్థితులు నిమిత్య వానాకాల సమయంలో కావచ్చు ఇతరత్రా సమయ పాలనలో కావచ్చు జాగ్రత్త ఉండడానికి అంబులెన్స్ ఉండాల్సిందే అంటున్నారు. తదుపరి 108 సమయానికి రాకపోవడంతో జాగ్రత్త కోసం అంబులెన్స్ పెట్టాలంటు న్నారు.వారి స్థానిక నుండ సు దూరం విద్యార్థులకు సీట్లు రావడం వలన తల్లిదండ్రులు సరైన సమయానికి రాలేని స్థితిలో ఉన్నప్పుడు.. ఈ ఆంబులెన్స్ ఉంటే చాలా మంచిది అని అంటున్నారు. విద్యార్థులు రాత్రిపూట సమయంలో బాత్రూం కి వెళ్లవలసి వచ్చినప్పుడు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త కోసం అంబులెన్సులు ఉంటే చాలా మంచిది అని అంటున్నారు. అనుకోని సంఘటనలు జరిగినప్పుడు తొందరగా వెళ్లడానికి పనిచేస్తుంది అన్నట్టు తల్లితండ్రులు ఇతరత్రా వారు భావిస్తున్నారు.దీనికి సంబంధించిన అధికారులు విద్యా శాఖ మంత్రి కమిషనర్ వరకు దీని క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే గురుకుల సొసైటీలో అంబులెన్సు ఏర్పాటు చేయవల సిందిగా తెలంగాణ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు.

## ప్రయాణికుల నీటి దాహం తీరుస్తున్న చలివేంద్రం...

గద్వాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటుచేసిన శ్రీ సత్యసాయి సేవా సమితి చలివేంద్రం ప్రయాణికుల దాహార్తి తీరుస్తున్నది. గురువారం శ్రీ సత్య సాయి బాబా వర్ధంతి సందర్భంగా సత్యసాయి సేవా సమితి సభ్యులు సాయిబాబా చిత్రపటానికి పూలమాలవేసి పూజలు నిర్వహిస్తూ ప్రారంభించారు.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24( ప్రజా గొంతుక):





# జమ్మూ కాశ్మీర్‌లో పహాల్గం ప్రాంతంలో హిందువులపై దాడి అమానుషం

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం జమ్మూ కాశ్మీర్‌లోని పహాల్గం ప్రాంతంలో ఇటీవల జరిగిన అమానుష ఘటనపై చర్ల మండలం. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో. జిల్లా కార్యవర్గ సభ్యులు గూనూరు రమణ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు. నూప రమేష్. అధ్యక్షతన.జమ్మూ కాశ్మీర్‌లో పహాల్గం ప్రాంతంలో హిందువులపై ఇస్లామిక్ ఉగ్రవాదులు చేసిన కిరాతక హత్యలు దేశ హృదయాన్ని కలచివేసిన సంఘటన. మతాన్ని నిర్ధారించుకునే పేరుతో 28 మంది హిందువులను అవమానించి, క్రూరంగా హత్య చేసిన ఈ దారుణ ఘటన మానవత్వానికే మచ్చ.ఈ ఘటనను ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ. కార్యాలయంలో.చర్ల.మండలంలో.నిరసన తెలియజేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో. జిల్లా కౌన్సిలర్ నెంబర్.బాబా పాహి సీనియర్ నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు.బంధ మధు. విశ్వనాథం.ముత్తారపు శ్రీనివాస చారి.ఇర్పా సుబ్బారావు.కుప్ప మాధవరావు. కొప్పవరపు.విజయ్ కుమార్. శ్రీనివాస్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం.


ప్రజా గొంతుక వదల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



ఓదెల మండల కేంద్రం లో బీజేపీ ముఖ్య కార్యకర్తల మరియు బూత్ అధ్యక్షుల సమావేశం గురువారం నిర్వహించారు, ఈ కార్యక్రమనికి బీజేపీ ఓదెల మండల ఇంచార్జి కొమ్ము తిరుపతి యాదవ్, తిరుపతి మండల కమిటి ఆధ్వర్యంలో చర్చలు నిర్వహించారు,కార్యకర్తల అభిప్రాయ సేకరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో బీజేపీ సినియర్ నాయకులు కొలనూర్ మాజీ సర్పంచ్ ఎండీ తాజ్ ఉద్దీన్ ఓదెల బీజేపీ నాయకులు దాత రాకేష్ పటేల్, పుల్లూరి పృథ్వి రాజ్, పుల్ల సదయ్య,రాంనేని రాజేంద్ర ప్రసాద్, ఎర్రవెల్లి అనిల్ రావు, రాచర్ల అశోక్, రాంనేని శివ, కొక్కుల శ్రీకాంత్, లింగాల గోపాల్ రెడ్డి, నరసింహ చారి, భూషణవేణి సత్యనారాయణ, కరెంగుల నవీన్, అగ్గి శ్రీనివాస్, చర్లపల్లి రాజు, జింకిరి సంపత్, సాయి, గొడుగు బిక్షపతి, శనిగరపు రవీందర్, శ్రీపతి రమేష్ క్యాతం సాయి, శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయ పండుగకు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హాజరు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



మునుగోడు నియోజకవర్గము నారాయణపురం మండలంలోని సర్వేల్ గ్రామంలో నిర్వహించిన బొడ్రాయ పండుగ 3వ వార్షికోత్సవ కార్యక్రమంలో మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.ఇటీవలే ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యం తో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులను అభినందిస్తూ,పండుగలు సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,యువకులు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని 24 గంటల్లో రైస్ మిల్లులకు తరలించాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష- పి.హెచ్.సి ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం






యాసంగి పంటలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లో రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఓదెల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం తేమ శాతం వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రికార్డు చేయాలని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లోగా రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ సెంటర్ నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్,జనరల్ వార్డు, వ్యాక్సిన్ విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ వైద్య అధికారులకు సూచించారు. ఆస్పత్రిలో అవుట్ పేషెంట్ రోగుల సంఖ్య వివరాలు, ప్రతి రోజు ఎన్ని పరీక్షలు నిర్వహిస్తున్నారు, డయాగ్నొస్టిక్ హబ్ వాహనం ఎప్పుడు వస్తుంది, రోగులకు ఫలితాలను ఎంత సమయంలో అందజేస్తున్నారు ఇటువంటి వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పీహెచ్. సి డాక్టర్ షానవాజ్ ఖాన్, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీ.ఎం.ఆర్.ఎఫ్, కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులు పంపిణీ చేసిన..

- ఎమ్మెల్యే విజయరమణ రావు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



ఓదెల మండల కేంద్రంలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్లో గురువారం ఓదెల మండలానికి సంబంధించిన వివిధ గ్రామాలకు చెందిన 74 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు (?74,08,584/-) డెబ్బై నాలుగు లక్షల ఎనిమిది వేల ఐదు వందల ఎనబై నాలుగు రూపాయల విలువ గల చెక్కులను అలాగే 124 మంది సీ.ఎం.ఆర్.ఎఫ్ లబ్దిదారులకు ?32,31,000 /- లక్షల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణి అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అనంతరం ,ఓదెల మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం యొక్క నూతన కామన్ నిర్మాణం కోసం భూమిపూజ చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్, మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, లబ్దిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో సాదా బైనామాలకు పరిష్కారం..

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు


మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం






భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం ద్వారా సాదా బైనామా దరఖాస్తులకు పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం ఓదెల మండలంలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొన్నారు. భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ తెల్ల కాగితాల పై కొనుగోలు చేసిన సాధా బైనామా భూముల పట్టాలు అందించాలని గత ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తుల పరిష్కారం పై ధరణిలో అవకాశం లేనందున హై కోర్టు స్టే విధించిందని, 9 లక్షల 24 వేల పెండింగ్ సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టం సెక్షన్ 6 క్రింద ఆర్డిఓ లకు బాధ్యతలు అందించిందని అన్నారు. చిన్న సన్న కారు రైతులు 2014 కంటే ముందు కొనుగోలు చేసిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూములకు మాత్రమే సాధా బైనామా పట్టా లభిస్తుందని అన్నారు. గడిచిన 12 ఏళ్ళలో సాధా బైనామా భూముల అనుభవంలో ఉన్న వారికి మాత్రమే దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ వల్ల ఇబ్బంది పడని రైతు ఎవరూ లేరని అన్నారు. 15 నెలల నుంచి క్షుణ్ణంగా అధ్యయనం చేసి పేద ప్రజలకు న్యాయం జరిగేలా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టారని అన్నారు.భూ భారతి చట్టం ప్రవేశం పెట్టడమే కాకుండా అధికారులను గ్రామాలకు పంపి భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. పెద్దపెల్లి నియోజకవర్గం లో రైతులు పండించిన సన్న ధాన్యం నేడు మంచిర్యాల, ఆసిఫాబాద్ ,సిరిసిల్ల జిల్లాలకు కూడా తరలిస్తున్నామని అన్నారు. యాసంగి సీజన్ లో కూడా ప్రభుత్వం క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య , తహసిల్దార్ సునీత, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, రైతులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# చైర్మెన్ ఉబ్బు వెంకటయ్య వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి లకు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామ్మకమైన ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రాసేనారెడ్డి,డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ అలాగే ఇటీవల పదవి విరమణ పొందిన ఎం వి చారీ,బార్ కౌన్సిల్ చైర్మన్ గా ఎన్నికైన బాల్యం వెంకటాచలపతి లను గ్రామీణ కళల పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో సమితి వ్యవస్థపాక అధ్యక్షులు ముప్పిడి సైదులు గౌడ్,అధ్యక్షులు గ్యార కిష్టయ్య,గౌరవ సలహాదారులు దొడ్డి రాములు,డైరెక్టర్ బోడిగే ప్రభాకర్,కురుమిద్దె గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సన్‌షైన్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహణ


ప్రజాగొంతుక ప్రతినిధి //కాల్వ శ్రీరాంపూర్








కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో సన్‌షైన్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్కూల్ కరస్పాండెంట్ నసీర్, గౌరవ అతిథులుగా బుర్రా నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నసీర్ మాట్లాడుతూబాలల అభివృద్ధి కోసం ఎన్నో వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నాం. అందులో భాగంగా రీఓపెన్ డే వేడుకలు, స్వాతంత్ర ,గణతంత్ర దినోత్సవం, ఫుడ్ ఫెస్టివల్, విహారయాత్ర , కృష్ణాష్టమి, బతుకమ్మ వేడుకలు, సంక్రాంతి సంబరాలు , క్రిస్మస్ డే, మ్యాథ్స్ డే మరియు అనేకమైన అభ్యాస కార్యకలాపాలు. మూడవ తరగతి చదువుతున్న దీక్షిత్ విద్యార్థి ఢిల్లీలో జరిగిన జాతీయస్థాయి యోగ పోటీలలో బంగారు పథకం సాధించారని తెలిపారు.రాబోయే విద్యా సంవత్సరం కూడా పిల్లల కోసం అనేకమైన కార్యక్రమాలు మరియు డిజిటల్ క్లాస్, డాన్స్ క్లాస్ కూడా నిర్వహించబోతున్నారని తెలిపారు.నా సేవలను పిల్లల విద్య కోసం అంకితం చేశాను,తల్లిదండ్రులు మరియు పిల్లల కోసం ఆయన ఎప్పటికీ అందుబాటులో ఉంటాను అని పేర్కొన్నారు.అలాగే, నేటి సమాజంలో నైతిక విలువలు, చక్కటి ఆచారాలను బోధించడం తల్లిదండ్రుల బాధ్యత అని తెలిపారు. పిల్లల విజయానికి తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, వారు ఎప్పుడూ తమ పిల్లలకు తోడుగా ఉండాలని సూచించారు. వేసవి సెలవుల సమయంలో పిల్లలు అప్రమత్తంగా ఉండేలా చూడాలని, అనవసరంగా బయటకు పంపకూడదని పిలుపునిచ్చారు.అతిథిగా పాల్గొన్న బుర్రా నారాయణ మాట్లాడుతూ, విద్యారంగంలో నసీర్ గారి సేవలు ఎంతో మానవీయంగా, హృదయపూర్వకంగా ఉన్నాయని ప్రశంసించారు. తన మనవరాళ్లు నసీర్ గారి ప్రోత్సాహంతో 10 జిపిఏ సాధించారని తెలిపారు.వారు పడే కృషిని అనే అభినందించారు. తల్లిదండ్రులు పెట్టిన నమ్మకానికి అనే నిజాయితీగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరెల్లి సుజాతా రమేష్, గ్రామ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పంపటి శ్రీకాంత్ , నవీన్, నిహారిక, మమత, అంజుమ్, చిత్ర, సుప్రియ, శ్రీలక్షిత, మౌనిక ,జెస్సీ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు , పూర్వ విద్యార్థులు మరియు అభిమానులు వేడుకల్లో పాల్గొని విజయవంతం చేశారు. పాల్గొన్న వారందరూ స్కూల్ మేనేజ్‌మెంట్‌ను ప్రశంసించారు.



# మల్దకల్ (ప్రజా గొంతుక)

పలు శుభకార్యాలకు హాజరైన...

– జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ... మల్దకల్ మండలం మద్దెలబండ పెద్ద తాండలో రిసెప్షన్ వేడుకలలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరితమ్మ... హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు...వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, తాన్య నాయక్,చేపల చిన్న,పాల్వాయి అయ్యప్ప, ధోని ఆంజనేయులు, చంద్ర,వేణుగోపాల్, బ్యారం నర్సింహులు తదితరులు ఉన్నారు

# అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శ్రీ సత్య సాయి సేవ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినఅన్నదానం కార్యక్రమం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్య సాయి వారి మహోత్సవం సందర్భంగా అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని, వారి చేతుల మీదుగా అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు.పేషెంట్లకు, వారి కుటుంబ సభ్యులు అన్నదానం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులభూములకు రక్షణకవచంలాభూభారతి

భూ భారతి అవగాహన సదస్సులో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర నియోజకవర్గం బోనకల్ మండలం కేంద్రంలోని యస్.ఆర్.గార్డెన్ నందు భూ భారతి చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ.గతంలో ఉన్న ధరణి లో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కోత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు,రైతు సంఘాలు అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కోత్త చట్టం భూ భారతి తీసుకు వచ్చిందన్నారు.రైతుల భూముల హక్కులను పరిరక్షింస్తుందని తెలిపారు. ప్రతి మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లే భూమి ఉన్న ప్రతి రైతుకి భూధార్ కార్డును ప్రభుత్వం ఇవ్వనుందని,దీని ద్వారా ఏ సర్వే నెంబర్ ఎంత భూమి ఉందో రైతుకు తెలుస్తోంది అన్నారు.ధరణి రాకముందు భూములన్నింటిని వీఆర్వో వ్యవస్థ నిర్వహించేదని, ధరణి వచ్చిన తరువాత వీఆర్వో వ్యవస్థను ప్రభూత్వం తీసివేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి దానిని పునరుద్ధరించనుందన్నారు.ద రణి లో అప్పీల్ వ్యవస్థ లేదని,భూ భారతి కింది స్థాయిలో ఎమ్మార్వో తప్పు చేస్తే సవరించే అవకాశం ఆర్డివో కు ఉందని తెలిపారు. భూముల సర్వే కోసం లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి నియమించనుందని,దీని ద్వారా రైతుల భూములకు హద్దులు కల్పించే అవకాశం ఉందన్నారు.. గతంలో ఉన్న చట్టానికి ఇప్పటి చట్టానికి పోలికనే లేదని రైతులకు ఎంతో మేలు కలిగించే భూభారతి చట్టం నిజంగా రైతుల పాలిట చుట్టమని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు పైడిపల్లి కిషోర్,ఆత్మ కమిటీ చైర్మన్ కర్నటి కోటేశ్వరరావు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్‌ఫలితాలలో ప్రభంజనం సృష్టించినకీసరశ్రద్ధకళాశాలవిద్యార్థులు

మేడ్చల్ నియోజకవర్గం ప్రజా గుంతక ప్రతినిధి



24 ఏప్రిల్ 2025 న్యూస్ టుడే కీసర,ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ప్రభంజనం సృష్టించిన కీసర శ్రద్ధ కళాశాల విద్యార్థులను,యాజమాన్యం మిత్రులు కళశాల చైర్మన్ మాదర్, నజీర్ ఉపాధ్యాయ బృందంను అభినందించడం జరిగింది. ఏమాత్రం కార్పోరేట్ కళాశాలకు తగ్గని విధంగా ఓ విజన్ తో మట్టిలో మణిక్యాలను తయారుచేసే దిశగా కీసర శ్రద్ధ ఇంటర్, స్ఫూర్తి డిగ్రీ కళాశాలలు ముందుకు పోతుందటం అభినందనీయం. గత 12 సంవత్సరాలుగా కళాశాల ఎంతోమంది ఉన్నత విద్యావంతులను తయారు చేస్తూ అతి తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యతో ముందుకుదూసుకుపోతు విద్యారంగంలో కీసరను ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ప్రధమ స్థాయిలో నిలిపిన ఘనత శ్రద్ధ యాజమాన్యంకే దక్కిందని అతిధులు కీసర మాజీ సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్ ఉన్నారు. మేడ్చల్ నియోజకవర్గ జర్నలిస్ట్ యూనియన్ ప్రదాన కార్యదర్శి కర్రెగణేష్ మాట్లాడుతూ అన్ని దానాల కెల్లా విద్య దానం మహా గొప్పది అలాంటి గొప్ప అవకాశాన్ని కీసర పరిసర ప్రాంతాలు అందరికి కూడా ఒక ఉన్నతమైన విద్యను అందించడం చాలా గొప్ప విషయమని అన్నారు., కీసర బీఆర్ ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చినింగని బాల్ రాజ్ మాట్లాడుతూ కీసరకే వన్నెతీస్తున్న శ్రద్ధ జూనియర్ కళాశాల విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తున్నాం అన్నారు. కళాశాల చైర్మన్ ప్రిన్సిపల్ మదర్ గారు మాట్లాడుతూ మా కళాశాలకు ఇంత గుర్తింపు రావడానికి తోడ్పాటు అందించిన మా పూర్వ విద్యార్థులకు శ్రేయోభిలాషులకు మిత్రులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. ఈ సందర్భంగా మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమైనవి మీ పిల్లల అమూల్యమైన భవిష్యత్తు కోసం మా కళాశాలకు పంపిం పంపించండి. ఉన్నత విద్యావంతుల తీర్చిదిద్దే బాధ్యత మేము తీసుకుంటా అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలోఅధ్యాపకులు నరసింహులు, శ్రీకాంత్ ,యమునా, మహేశ్వరి, శైలజనాథ్ ,సౌజన్య మేడం, పాల్గొన్నారు

# అన్యాయం జరిగిన కార్మికునికి అండగా కార్మిక నేత రవీసింగ్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని "రిషిక్ ఇంజనీరింగ్ సర్వీస్ శ్రీరామ్ నగర్ సూరారం" ఇండస్ట్రియల్ ఏరియా కంపెనీ లో పవన్ కుమార్ కార్మికుడు ఒక కాంట్రాక్టర్ అవినాష్ దగ్గర గత కొన్ని సంవత్సరాల నుంచి కంపెనీలో పని చేసేవాడు. కంపెనీ యజమాన్యం పవన్ కుమార్ అనే హెల్పర్ కు గత నెల ఫిబ్రవరి వేతనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడంతో డ్యూటీ మానేయడం జరిగింది... ఫిబ్రవరి నెల వేతనం ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు కంపెనీ కాంట్రాక్టర్ అవినాష్ ను అడిగినా నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ కాంట్రాక్టర్ అవినాష్ తో పలుమార్లు చర్చించి కార్మికుడు పవన్ కుమార్ కు రావాల్సిన ఫిబ్రవరి నెల వేత్తనం ఇప్పించడం జరిగింది. కార్మికుడు పవన్ కుమార్ మాట్లాడుతూ ఈ రోజుల్లో కూడా కార్మికులకు న్యాయం చేయడంలో ముందుండి ఏ ఒక్కరికి అన్యాయం జరిగినా ఊరుకునే ప్రసక్తే లేదని, ప్రతి కార్మికునికి న్యాయం చేస్తున్న రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..



# కాశ్మీర్లో పర్యాటకుల మీద జరిగిన ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ నల్గొండ జిల్లా మునుగోడు మండల కేంద్రంలో డివైఎఫ్ ఐ. సిపిఎం. సిఐడియూ మండల కమిటీల ఆధ్వర్యంలో చనిపోయిన పర్యాటకులకునివాళులర్పించి.ఉగ్రవాదులదాడికివ్యతిరేకంగానిరసనతెలియజేయడం జరిగింది

(ప్రజా గొంతుక ప్రతినిధి: ఉప్పరగోని లింగస్వామి:) మునుగోడు



కాశ్మీర్లో పర్యాటకుల మీద జరిగిన ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ నల్గొండ జిల్లా మునుగోడు మండల కేంద్రంలో డివైఎఫ్ఐ. సిపిఎం. సిఐటియు మండల కమిటీల ఆధ్వర్యంలో చనిపోయిన పర్యాటకులకు నివాళులర్పించి. ఉగ్రవాదుల దాడికి వ్యతిరేకంగా నిరసన తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం. డివైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి మాట్లాడుతూ శాంతిభద్రతల పట్ల బిజెపి నిర్లక్ష్యం వైఖరి తగదని. ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న సంస్థలపై చర్యలు తీసుకోవాలని. చనిపోయిన పర్యాటక కుటుంబాలకు ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్. మిరియాల భరత్. సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు. సిఐటియు చండూరు మండల కన్వీనర్ జేరిపోతుల ధనంజయ. సిపిఎం మండల కమిటీ సభ్యులు యాసరాణి శ్రీను. వడ్లమూడి హనుమయ్య. కొంక రాజయ్య. దేవ గోని రాజు. పరసగోని నితిన్. డివైఎఫ్ లు మండల అధ్యక్షులు బొడ్డుపల్లి నరేష్. మునుగోడు టౌన్ కార్యదర్శి యాట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు,

# భారతీయ జనతా పార్టీ మునుగోడు మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన కొవ్వొత్తులతోపాటు పాకిస్తాన్ జెండాను తగలబెట్టడం జరిగింది. నల్గొండ జిల్లాలోని మునుగోడు మండలంలో

( ప్రజా గొంతుక ప్రతినిధి : ఉప్పరగోని లింగస్వామి:)



జమ్మూ కాశ్మీర్లో"పహల్గాం" పాకిస్తాన్ ఉగ్రముఖ జరిపిన కాల్పుల్లో 28 మంది పర్యాటకులు సామాన్య ప్రజలు చనిపోయారు... రాక్షస ఆనందం పొందుతున్న పాకిస్తాన్ తీవ్రవాదుల్లారా మీరు తీసిన అమాయక ప్రజల ప్రాణాల ఫలితం ఊరికే పోదు ఇంతకు ఇంత అనుభవిస్తారు. భారత్ మాతాకీ జై పహిల్గాం జరిగిన ఉగ్రదాడికి పిరికిపందల చర్య. చాలా బాధాకరం. కాల్పుల్లో గాయపడిన వారు తొందరగా కోలుకోవాలని... మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్థిస్తూ ఈరోజు మునుగోడు మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అమరులైన వారికి అశ్రునివాళులు అర్పిస్తూ కొవ్వొత్తి ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కార్యదర్శి వేదాంతం గోపీనాథ్.జిల్లా కార్యదర్శి పుల్కారం సైదులు.మండల పార్టీ ఉపాధ్యక్షులు వీరమల్ల సురేష్.మాజీ మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి నరసింహ. మండల ప్రధాన కార్యదర్శి మగుదల శంభో గౌడ్. ఎస్సీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శంకర్. బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు నాంపల్లి మహేష్. మండల కార్యదర్శి జీడిమెట్ల జానీ. మండల కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి దేశుడు వెంకన్న గౌడ్. బీజేవైఎం సోషల్ మీడియా కన్వీనర్ జుట్టు అనిల్. భూత అధ్యక్షులు అనంత నాగేష్. అనంత సాయి వేముల శ్రీరంగం సురేష్ శ్రీశైలం. మాధగోని స్వామి అనిల్. మణిదీప్ బి మహేష్. బి సందీప్. ఏం రాజు. బి శివ. ప్రణన్ నాని భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది,

# పెహల్గామ్ ఉగ్రదాడి అమానవీయం

అమాయక ప్రజలపై జరిగిన పాశవిక దాడిని ముక్తకంఠంతో ఖండించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 24/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




(రామవరం) : జమ్మూ-కాశ్మీర్ పెహల్గామ్ యాత్రికులపై ఉగ్రవాదులు జరిగిన పాశవిక, పైశాచిక దాడి, మారణహోమం అమానవీయమని, ఈ దాడిని భారత కమ్యూనిస్టు పార్టీ కందిస్తుందని ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణ పరిధిలోని రామవరం ఆటో అడ్డాలో జరిగిన కార్మికుల సమావేశం సందర్భంగా ఉగ్రదాడిలో మృతి చెందినవారికి నివాళులర్పిస్తూ మౌనం పాటించారు. అనంతరం జరిగిన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ ఉగ్రవాదులు దేశపౌరులపై కాల్పులు జరిపి హత్య చేయడం అనాగరిక చర్యని ఈ దాడిని యావత్ భారత పౌరసమాజం ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఉగ్రవాదులు కేవలం హిందువులని లక్ష్యంగా చేసుకొని కాల్చి చంపడం దేశంలో మతసామరస్యాన్ని దెబ్బతీసేందుకేనని స్పష్టమవుతోందని, ఇది ముమ్మాటికీ పిరికిపంద ఛెర్యేనని స్పష్టం చేశారు. హిందూ, ముస్లింల మధ్య చిచ్చు రేపి దేశ సమైక్యతను దెబ్బతీసేందుకు పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఇలాంటి దుచర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దేశంలో కొందరు హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ పబ్బంగడుపుకుంటుంటే ఉగ్రవాదులు దాన్ని ఆసరాగా చేసుకొని మత చిచ్చు పెడుతున్నారన్నారు. కొద్ది రోజులక్రితం పాక్ ఆర్మిచిఎఫ్ అదేవిధంగా ఉగ్ర లష్కరే తోయిబా చీఫ్ కమాండర్ పరోక్షంగా హెచ్చరించినా కేంద్రం నిర్లక్ష్యం చేయడంవల్ల ఉగ్రదాడి జరిగిందని ఆరోపించారు. జరిగిన ఉగ్రదాడి ఇంటిలిజెన్స్ వైఫల్యమా, భద్రతా సిబ్బంది నిర్లక్ష్యమా కేంద్రమే తేల్చుకొని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా పకడ్బందీ చెర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, డిమాండ్లు, మేడే ఉత్సవాలపై చర్చించారు. సమావేశంలో ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కంచర్ల జమలయ్య, మద్రి కృష్ణ, జలీల్, శ్రీనివాస్, హాబీబి, రాఫ్వ్య, ఆనందరావు, జంజర్ల శివ, బాషా, నాగుల్ మీరా, గుబ్బల శ్రీను, యూసుఫ్, జానీ, రవీందర్, సలీం, జిలాని, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గుగనులు, కార్మిక క్షేత్రాల్లో మేడేను ఘనంగా నిర్వహించాలి

వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, జి వీరాస్వామి ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 24/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం)



ప్రపంచ కార్మికుల పర్వదినం మేడే సాక్షిగా సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంకోసం, కార్మికుల హక్కుల పరిరక్షణకోసం పోరాడతామని ప్రతినబూనాల్సిన అవసరం ఏర్పడిందని, భవిష్యత్తులో జరుగబోయే పోరాటాలకు కార్మికవర్గం సిద్ధంగా ఉండాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్రకమిటీ కార్యదర్శి వంగవెంకట్, ఆర్గనైజింగ్ కార్యదర్శి జి వీరాస్వామి పిలుపునిచ్చారు. 139వ మేడే సందర్భంగా యూనియన్ ప్రచురించిన డిమాండ్ల గోడ ప్రతిని గురువారం ఏఐటీయూసీ కార్యాలయం శేషగిరిభవంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన బొగ్గుగనుల ప్రారంభించాల్సిన అవసరం ఉందని, బొగ్గు వెలికితీత పనుల్లో ప్రేవేటి కార్మికులను నియమించే విధానాన్ని యూనియన్ వ్యతిరేకిస్తుందన్నారు. సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల సవరణ, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ. 40వేల కోట్లను తక్షణమే తిరిగి సంస్థకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లతో మేడేను జరపాలని, బొగ్గుగనుల, ఉపరితల విభాగాల్లో మేడే జెండాలను ఆవిష్కరించాలను కోరారు. సమావేశంలో నాయకులు ఎస్వి రమణమూర్తి, మల్లయ్య, రాజేశ్వరరావు, మాచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేరు మార్పు కోసం విన్నపం

అధికారులు సహకరించాలి

వలిగొండ ఏప్రిల్ 24 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగి రి జిల్లా వలిగొండ మండలం వలిగొండ గ్రా మానికి చెందిన అరకొల్ల స్వప్న వయసు 33 భర్త కీ.శే అరకొల్ల అశోక్ గౌడ్ వలిగొండ గ్రామం మండలం వలిగొండ జిల్లా యాదాద్రి భువనగిరి, జిల్లా పిన్508112. పైన పేర్కొన్న చిరునామాలో నాతోపాటు నివాసం ఉంటున్న మైనర్ 6 సంవత్సరాల వయసు గల నా కుమారుడు అరకొల్ల కృ త్విక్ గౌడ్ (గతంలో అరకొల్ల కేరపీ పాల్ అని పిలుస్తారు) సహజ సంరక్షకురాలిని నేను.నా కుమారుడు అరకొల్ల కృత్విక్ గౌడ్ మైనర్ పిల్లల సరైన పేరు, కానీ అనుకోకుం డా జరిగిన పొరపాటు వల్ల ఆ పేరు వివిధ పత్రాలు, రికార్డులలో అరకోళ్ల కేరపీ పాల్ అని నమోదు చేయబడింది. అధికారిక రికార్డుల కోసం నా మైనర్ కుమారుడి పేరు ను అరకొల్లకేరపీ పాల్ నుండి అరకొల్ల కృత్విక్ గౌడ్ గా మార్చమని అభ్యర్థించడాని కి నేను ఈ అపిడివిట్ ను దాఖలు చేస్తున్నా ను .ఈ అఫిడివిట్ ఉద్దేశం సంబంధిత అధికారులకు తెలియజేయడం మరియు అధికారిక గుర్తింపు కోసం కోరడమైనది.

# భారీ ఆపరేషన్.1000 మంది మావోయిస్టులను చుట్టుముట్టిన బలగాలు!


ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఆపరేషన్ కొనసాగుతోంది.
బీజాపుర్ అడవుల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు ఉన్నట్లు వచ్చిన సమాచారంతో భద్రతా బలగాలు భారీగా మోహరించాయి.
దాదాపు 1000 మంది మావోయిస్టులను 20వేల మంది భద్రతా సిబ్బంది చుట్టుముట్టినట్లు సమాచారం. ఇప్పటికే ధర్మతాళ్లగూడెం అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారని సమాచారం. మృతుల సంఖ్య పెరిగే అవకాశం.

# మే నెల మొత్తం అంగన్వాడి కేంద్రాలకు సెలవులు ఇవ్వాలి

సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట అంగన్వాడిల ఆందోళన ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ )




కలెక్టరేట్ , ఐసిడిఎస్ పిడి కార్యాలయల్లో వినతి పత్రాలు అందజేశారు.మంచిర్యాల జిల్లా కేంద్రంలో అంగన్వాడీ టీచర్స్ %డ% హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అంగన్వాడి ఉద్యోగులకు మే నెల మొత్తం సెలవులు ఇవ్వాలని జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టి అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సూపర్డెంట్, ఐసిడిఎస్ పిడి కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ గార్లకు వేర్వేరుగా వినతిపత్రలు అందజేశారు. ఈ సందర్భంగా భానుమతి అంగన్వాడి యూనియన్ (సిఐటియు) అధ్యక్షురాలు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు చాలా తీవ్రంగా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా పై తరగతి విద్యార్థులకు వేసవి సెలవులు ప్రకటించింది. కానీ అంగన్వాడి కేంద్రాలకు మాత్రం వేసవి సెలవులు ఇంకా ప్రకటించలేదు. మరి అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలు ఐదు సంవత్సరాలు లోపు ఉన్నవాళ్లు. ఇప్పటికే జిల్లాలో రాష్ట్రంలో ఎండ తీవ్రతను తట్టుకోలేక చాలామంది చనిపోతున్నారు. ఇంత ఎండలో అంగన్వాడి కేంద్రాలకు పిల్లలను వారి తల్లిదండ్రులు ఎండలకు భయపడి సరిగ్గా పంపించడం లేదు.అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లల ఆరోగ్యం, రక్షణ కూడా ప్రభుత్వానికి అవసరమే అందుకే విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మే నెల మొత్తం కూడా అంగన్వాడి కేంద్రాలకు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర మంత్రి శీతక్క గారు కూడా మే నెల సెలవులు ఇస్తామని హామీ ఇచ్చారు. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం కూడా అంగన్వాడీ కేంద్రాలకు ఏప్రిల్ 15 నుంచి మే 15 వరకు వేసవి సెలవులు కూడా ఇచ్చింది. కాబట్టి అంగన్వాడి కేంద్రాల పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి సెలవులు మంజూరు చేయాలి. లేకుంటే ఆందోళనలు చేస్తామని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో దాసరి రాజేశ్వరి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు, సవిత విరోనిక అనురాధ పద్మ ప్రవీణ శారద సువర్ణ సుగుణ ,చిందం వెంకన్న, పళ్ళికొండ శేఖర్ జిల్లాలోని అంగన్వాడీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# చిన్నారి నూతన పుష్ప అలంకరణ ఐశ్వర్యను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):నగరంలోని 14 డివిజన్ ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన శ్రీవోజు సుమతి మదన చారి ఏకైక పత్రిక ఐశ్వర్య నూతన ఫల పుష్పలాంకరణ గురువారం కార్యక్రమం జరిగింది.కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ 14 డివిజన్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అడుప మహేష్ పాల్గొని నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ డివిజన్ అధ్యక్షుడు పస్తం శంకర్ ఎన్టీఆర్ నగర్ గ్రామ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ ఆర్మూర్ కుమార్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ పత్రి రాజేష్ పురాణం రవి సారంగపాణి సారంగం ఇందిరమ్మ మహిళ కమిటీ మెంబర్ అడుప నాగలక్ష్మి మహిళా కమిటీ అధ్యక్షురాలు ఎస్కే సైజాజి మారుపాటి ఏలేంద్ర ఎన్టీఆర్ నగర్ యూత్ అధ్యక్షులు కస్తూరి భరత్ సోషల్ మీడియా పిట్ట సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేసిన ఐటీడీఏ పీవో

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం



: గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలలను, వసతి గృహాలను భద్రాచలం ఐటిడిఏ పిఓ బి. రాహుల్ గురువారం తనిఖీ చేశారు. వేసవి సెలవుల అనంతరం ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు ప్రారంభమయ్యే నాటికి ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, వార్డెన్ లు ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని పాఠశాలల్లోని విద్యార్థిని, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు సమకూరేలా హెచ్ఎం, వార్డెన్లు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని అన్నారు. లక్ష్మీనగరంలోని కె.రేగుబల్లి ఆశ్రమ పాఠశాలను, వసతిగృహాలను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పాఠశాలల్లో కల్పించవలసిన వసతి సౌకర్యాల గురించి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలలోని డార్మెటరీ, డైనింగ్ హాల్, అదనపు తరగతి గదులు, టాయిలెట్, బాత్రూం ఇతర మౌలిక వసతుల మైనర్, మేజర్ రిపేర్లు పనులు నెల రోజులలో పూర్తి కావాలని, ఇంకా పాఠశాలలకు, వసతి గృహాలకు అవసరమయ్యే మౌలిక వసతులకు సంబంధించిన పనుల వివరాలు, ప్రీ ఫ్యాబ్రికేటెడ్ డైనింగ్ హాల్ సంబంధించినవి డి ఈ పరిధిలో ఉన్నవి, ఏఈల ద్వారా ప్రతి పాఠశాలను సందర్శించి ప్రతిపాదనలు తయారుచేసి 15 రోజులలో తనకు సమర్పించాలని అన్నారు. పాఠశాలలను ప్రారంభించే నాటికి అనగా జూన్ 12 కంటే వారం రోజులు ముందే పాఠశాలలో ఏమైనా మరమ్మత్తులు ఉంటే వెంటనే పనులు ప్రారంభించాలని, పాఠశాలలు తెరవగానే విద్యార్థినీ విద్యార్థులు పాఠశాలలకు వచ్చేనాటికి ప్రతి ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రతి పాఠశాలలో, వసతి గృహాలలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా నీరు నిల్వ ఉండే చోట ఇంకుడు గుంతల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, అలాగే పాఠశాల తరగతి గదులలోని గోడలు మరియు పైన ప్యాచ్ వర్క్ ఉంటే తప్పనిసరిగా చేయించాలని,ప్రహరీ గోడ, పాఠశాల తరగతి గదులలో తప్పనిసరిగా వైట్ వాష్ చేయించాలని, ప్రస్తుతం వేసవిలో పాఠశాలలకు సెలవులు ఉన్నందున, పాఠశాలలు అపరిశుభ్రంగా ఉంచకుండా ప్రతిరోజు శుభ్రం చేయించాలని, అందుకు తప్పనిసరిగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం సావిత్రి, డి ఈ హరీష్, ఏ ఈ రవి, టీఏ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం మహా ప్రదానం..

సంత్ నిరంకారి చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం
కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్:



సంత్ నిరంకారి మండల్ సద్గురు మాత సుదీక్ష సవీందర్ హరదేవ్ సింగ్ జీ మహారాజ్ జీ ఆధ్వర్యంలో గురువారం నాడు మానవ ఐక్యత దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సింగ్ రావు జీ రక్తదానం కార్యక్రమాన్ని ప్రారంభించి నిరంకారి మిషన్ యొక్క చరిత్ర గురించి వివరించారు.బాబా గురుభచన్ సింగ్ జీ మహారాజ్ బలిదానం అనంతరం ప్రతి సంవత్సరం ఈ యొక్క రోజుని మానవ ఐక్యత దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు.మహాత్ములు వారి ప్రవచనంలో మానవుని యొక్క రక్తము మురికి కాలువల్లో కాదు మనిషి యొక్క నర నరాల్లో పారాది అని (నిరంకారి బాబా హరదేవ్ సింగ్ జీ) తన యొక్క ప్రవచనాలో విన్నవించడం జరిగింది.మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏ. నటరాజ్ ఆధ్వర్యంలో గురువారం 64 మంది దాతలు భక్తులు ఇట్టి కార్యక్రమానికి రక్తదానాన్ని ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమం గత మూడు సంవత్సరాలుగా కొత్తపల్లి తండాలో జరుపుకోవడం జరుగుతూ ఉంది.కావున గ్రామస్తులు అందరూ ఇటువంటి ఉన్నతమైనటువంటి కార్యక్రమాన్ని చేస్తున్నందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.సంత్ నిరంకారి సత్సంగ్ భవనము కొత్తపల్లి తాండ అధ్యక్షులు ఎన్. రాజాజీ, సంచాలకులు మహాత్ములు,గణేష్, జి శిక్షక్,హన్మ జీ,అశ్విని కుమార్, కే భరత్,రవి,సోమనాథ్ గ్రామస్తులు మరియు ఇతర గ్రామస్తులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసినటువంటి ప్రతి ఒక్క పౌరునికి నా యొక్క హృదయపూర్వక నమస్కారాలు ధన్యవాదాలు.

# డిజిటల్ అరెస్ట్ పేరుతో భారీ మోసాలు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హెచ్చరిస్తుంది
ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 24/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



(కొత్తగూడెం) డిజిటల్ అరెస్ట్ పేరుతో అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారు. బాధితులకు ఫోన్ చేసి తాము సైబర్ క్రైమ్ డిపార్ట్మెంట్ లేదా ఇతర ప్రభుత్వ సంస్థల నుండి మాట్లాడుతున్నామని చెప్పి, చట్టవిరుద్ధ కార్యకలాపాలలో వారి ప్రమేయం ఉందని నమ్మిస్తున్నారు. అనంతరం, అరెస్టు నుండి తప్పించుకోవడానికి లేదా చట్టపరమైన చర్యలను నివారించడానికి వెంటనే డబ్బు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.. భయభ్రాంతులకు గురైన కొందరు బాధితులు మోసగాళ్ల సూచనల మేరకు ఆన్లైన్లో డబ్బులు ట్రాన్స్ఫర్ చేసి మోసపోతున్నారు. బాధితులకు గుర్తు తెలియని నెంబర్ల నుండి ఫోన్ చేస్తారు. తాము సైబర్ క్రైమ్ లేదా ఇతర ప్రభుత్వ శాఖల నుండి మాట్లాడుతున్నామని నమ్మిస్తారు. బాధితులు ఏదో చట్టవిరుద్ధమైన పని చేశారని భయపెడతారు. అరెస్టు లేదా ఇతర చట్టపరమైన చర్యల నుండి తప్పించుకోవడానికి వెంటనే డబ్బు చెల్లించాలని డిమాండ్ చేస్తారు. ఆన్లైన్ పేమెంట్ యాప్లు లేదా బ్యాంక్ ట్రాన్స్ఫర్ల ద్వారా డబ్బులు గుంజుతారు.ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు: గుర్తు తెలియని నెంబర్ల నుండి వచ్చే కాల్స్ను లిఫ్ట్ చేయకపోవడం లేదా వెంటనే కట్ చేయడం మంచిది. ఎట్టి పరిస్థితుల్లోనూ మీ వ్యక్తిగత లేదా బ్యాంక్ ఖాతా వివరాలను ఫోన్లో ఎవరితోనూ పంచుకోవద్దు. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వారికి చెల్లించవద్దు. ఇలాంటి అనుమానాస్పద కాల్స్ వస్తే వెంటనే స్థానిక పోలీసు స్టేషన్కు లేదా సైబర్ క్రైమ్ హెల్ప్లైన్కు ఫిర్యాదు చేయండి. ఈ మోసాల గురించి మీ కుటుంబ సభ్యులకు మరియు స్నేహితులకు తెలియజేయడం ద్వారా వారిని కూడా అప్రమత్తం చేయవచ్చు.పోలీసులు ఈ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. ఎటువంటి అనుమానం వచ్చినా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచిస్తున్నారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉంటేనే వారి ఉచ్చులో పడకుండా ఉండగలమని పోలీసులు పేర్కొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని భావించిన స్నేహితులు

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి మంద అశోక్

ఎల్లవేళలా తన స్నేహితుడి కుటుంబానికి అండగా ఉంటాం గౌతమి ముందు ముందు చదువుల్లో రాణించాలి బోనకల్ మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి స్నేహబంధంగా ఉదారతను బోనకల్ మండల మాజీ జెడ్పిటిసి బానోతు కొండ స్నేహ బృందం. మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన చేబ్రోలు సైదులు రాదా (లేటు) దంపతుల ఇటీవల కాలంలో అకాల మరణం చెందారు. అయితే సైదులు కుమార్తె చేబ్రోలు గౌతమి ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచింది. గౌతమి ఇంటర్ మొదటి సంవత్సరం ఖమ్మం కృష్ణవేణి కాలేజీలో చదువుతున్నది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 22 తారీఖున విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో గౌతమి ఇంటర్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించి కాలేజీ టాపర్గా నిలిచింది. తన తండ్రి చేబ్రోలు సైదులు గతంలో తాపీ పని చేస్తూ ఉండేవాడు అయితే కొంత ఆర్థిక ఇబ్బందుల కారణంగా 2004 మే నెలలో తల్లి చనిపోవడం జరిగింది. ఆ తరువాత భార్య చనిపోయిన తరువాత భర్త సైదులు మనస్థాపం చెంది భార్య చనిపోయిన ఏడు నెలల వ్యవధిలోనే భర్త సైదులు కూడా చనిపోయాడు. ఏడు నెలల వ్యవధిలోని గౌతమి తల్లిదండ్రులను కోల్పోయింది. తల్లి తండ్రి లేని అనాధగా మిగిలిపోయింది. అయినా సరే తల్లి తండ్రి లేకపోయినా పట్టుదలతో నాయనమ్మ తాతయ్యల ప్రోత్సాహంతో చదువే లక్ష్యంగా పెట్టుకొని చదవాలని సంకల్పంతో ఇంటర్ ఖమ్మం కృష్ణవేణి కాలేజీలో చేరింది. ఇంటర్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచింది. దీనితో తల్లి తండ్రి లేకపోయినా ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన గౌతమిని కాలేజీ యాజమాన్యం, రావినూతల గ్రామస్తులు అభినందించారు. గౌతమి తండ్రి గతంలో కూలి పని చేసుకుంటూ స్నేహ బంధాన్ని ఎక్కువగా సంపాదించుకున్నాడు. తన తండ్రి స్నేహబంధమే నేడు తన కూతురు గౌతమికి అండగా నిలిచింది. ఇంటర్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన గౌతమికి తన తండ్రి సైదులు స్నేహితులు శాలువతో సత్కరించి 30 వేల రూపాయలు చెక్కును గురువారం ఆర్థిక సహాయంగా అందించి ఉదారతను చాటారు. ఈ సందర్భంగా స్నేహితులు, బోనకల్ మాజీ జడ్పిటిసి బానోత్ కొండ మాట్లాడుతూచిన్ననాటి నుంచి కలిసిమెలిసి తమతో పాటు పనిచేసిన చేబ్రోలు సైదులు అకాల మరణాన్ని తన స్నేహబంధం జీర్ణించు కోలేకపోయామని, ఆ స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలని భావించామని అన్నారు. అందరూ కలిసి తమ స్నేహితుడి కూతురు ఇంటర్ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించినందుకు 30 వేల రూపాయల చెక్కును ఆర్థిక సహాయంగా అందించారు.గౌతమి తండ్రి చేబ్రోలు సైదులు తమ ప్రాణ స్నేహితుడని, స్నేహ బంధానికి ఎంతో ప్రాముఖ్యత ఇచ్చేవారని అన్నారు. గౌతమి ఇలాగే పట్టుదలతో చదివి భవిష్యత్తులో మంచి పేరు ప్రతిష్టలు తేవాలని చనిపోయిన తన తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని, ముందు ముందు చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరాలని, గౌతమి చదువుకు, తన కుటుంబానికి తన తండ్రి సైదులు స్నేహితులుగా మేము ఎల్లవేళలా అండగా ఉంటామని, తనకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో బోనకల్ గ్రామపంచాయతీ మాజీ వార్డ్ మెంబర్ బాదావత్ హుస్సేన్, చిరునోమూల వైస్ ప్రెసిడెంట్ నీలకంఠం రాము, మోదుగు శ్రీనివాసరావు, అవును నాగేశ్వరావు, బానోతు మురళి, తేళ్లూరి రమేష్, బోడ శ్రీనివాస్ (యోగి) ఆంగోతు సైదా, బోడా కృష్ణ , బానోతు సాయి తరుణ్, మూడవత్ శివ సాయి, శ్రీరామ్ మరియు తదితర స్నేహితులు , గౌతమీ కుటుంబ సభ్యులు ఉన్నారు.









# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి.
డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్:

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పుట్టపహాడ్, అంతారం గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,సొసైటీ చైర్మన్ కనక%శీ% మొగులయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ ప్రారంభించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో తిరుమలాపూర్, ఇప్పాయిపల్లి,రాంపూర్ గ్రామాలలో రైతులు పండించిన ధాన్యం అమ్ముకోవడానికి వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని అన్నారు.అదేవిధంగా రైతులు దళారుల చేతిలో మోసపోవద్దని అన్నారు. ప్రభుత్వం క్వింటాలుకు 2,320(ఎ) గ్రేడు 2,300(బి) గ్రేడుతో పాటు 500 బోనస్ ప్రభుత్వం రైతులకు ఇస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పహల్గం కాశ్మీర్ ఉగ్ర ఘటన హృదయాన్ని కలిచివేసింది

కాంగ్రెస్ పార్టీ యువ నేత బీపీ నాయక్ ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి మంద అశోక్

పహల్గం కాశ్మీర్ ఉగ్రదాడి ఘటన అందరిని తీవ్రంగా కలిసి వేసింది.బాధితుల ఆక్రోధన, ఆవేదన పదే పదే వెంటాడుతుంది. అమాయకమైన యాత్రిక పౌరులను బలి తీసుకోవడం ముమ్మాటికి సహించరానిది.ఇలాంటి దుర్మార్గమైన చర్యలకు పాల్పడ్డ సూత్రధారులు పాత్రధారులు ఎవరైనా సరే వారిని వెంటనే కఠినంగా శిక్షించాలి అంటూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేసిన బీపీ నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....జాతి మీడియా, జాతీయ మీడియా రెండు కలిసి ఈ అత్యంత ఘోర ఘటనను హిందూ ముస్లింల విభేదాలు అన్నట్లుగా చిత్రీకరించడం అత్యంతమైన హేయమైన చర్య. ఇది ఉగ్రవాదం కంటే కఠినమైన దుశ్చర్యఇలాంటి సందర్భాల్లో వాస్తవాలు చెప్పడానికి ప్రయత్నం చేయండి, రాజకీయాలు మాట్లాడం కూడా సరికాదు. కోవిడ్ సమయం నుండి భారత ఆర్మీ సైన్యంలో దాదాపుగా 1,80,000 మందిని తొలగించడం జరిగిందని తెలిసింది. అగ్నివీర్ తీసుకొచ్చిన కావాల్సిన ఆర్మీ రిక్రూట్మెంట్ జరగలేదు. పహల్గం లాంటి కొండ ప్రాంతాల్లో ప్రమాదకరమైన పాకిస్తాన్ బోర్డర్లో భారత సైన్యానికి తగ్గించడం సరైన చర్య కాదని నా అభిప్రాయాన్ని పంచుకున్నారు.ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ లు ఈ ఘటనపై పూర్తి బాధ్యత వహించాలి. ప్రతీకారం ఒకటే మన లక్ష్యం కాకూడదు, పటిష్టమైన భద్రతను దేశానికి అందించాలి. బాల్ కోట్, పుల్వామా పహల్గం ఘటనలు ఏ వైఫల్యాల మీద జరుగుతుంది. సమీక్షించాల్సిన అవసరం కచ్చితంగా ఉంది. ఇంటిలిజెన్స్, సెక్యూరిటీ ఏజెన్సీ, స్పెషల్ మోనిటరింగ్ సిస్టం లో లోపాలు ఏమున్నాయో కూడా విశ్లేషంచాలని పలు అంశాలను లేవనెత్తారు.



# మేడే వాల్ పోస్టర్ విడుదల చేసిన ఏఐటియుసి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్క రాజ్ గౌడ్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):




హనుమకొండ జిల్లా బాలసముద్రం ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో మే డే వాల్ పోస్టర్లు కార్మికులందరూ కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్క రాజ్ గౌడ్ మాట్లాడుతూ... మే 1 న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ఆ రోజున కార్మికుల హక్కులు వారి సమస్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. హనుమకొండ జిల్లా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి మాట్లాడుతూ...జనరల్కాన్ ఫెడరేషన్ ఆఫబర్ 1895 లో ప్రాన్స్లో ప్రారంభమైంద న్నారు. 1905 లో ట్రేడ్ అండ్లోబర్ యూనియన్ గా ఏర్పడింది. అమెరికన్ ఆఫ్ లేబర్ గా కార్మిక సంఘాలు ఏకమై, 1945 లో ప్రారంభమైన వరల్డ్ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ గా ఏర్పడింది. అమెరికా నగరం హేమార్కెట్లో 1886 లో మే 1 న సమ్మె చేయాలని ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య సోషలిస్టు కార్మిక సంఘాల సమ్మె మే మార్కెట్లో భారీ ప్రదర్శన 8 గంటల పని కై కదం తొక్కారన్నారు. మే డే ను హనుమకొండ జిల్లా అన్ని మండల కేంద్రాల్లో, అన్ని గ్రామీణ కేంద్రాలలో ఎర్రజెండా ఎగరవేసి ప్రపంచ కార్మికుల పోరాట దినంగా జరుపుకోవాలని దానికి కార్మికులందరూ ఒకటై ముందుకు రావాలని వచ్చి మే 1న మేడే ను జయప్రదం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి హనుమకొండ జిల్లా సిపిఐ నాయకులు మద్దసాని ఎల్లేష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మరాజు, హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా, ఉపాధ్యక్షులు లంక దాసరి అశోక్, సహాయ కార్యదర్శిలు బత్తిని సదానందం, ఉపాధ్యక్షులు మాలోతి శంకర్ నాయక్, సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు...

# పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చెల్పూరి రాము. ప్రజా గొంతుక న్యూస్( జమ్మికుంట ప్రతినిధి) రాజు యాదవ్



పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిని సిపిఎం పార్టీ ఇల్లంతకుంట మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చెల్పూరి రాము ఈ సందర్భంగా మాట్లాడుతూ. జమ్మూకాశ్మీర్ లో అమాయక ప్రజలు పర్యటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరపడం హేయమైన చర్య అని అన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ మేరకు క్షతగాత్రులు శీఘ్రంగా కోలుకుకోవాలని సిపిఎం పార్టీ ఆకాంక్షించింది. అత్యంత హేయమైన, హింసాత్మకమైన ఈ దాడికి పాల్పడిన ముష్కరులను కఠినంగా శిక్షించేలా కేంద్ర ప్రభుత్వం ప్రజలకు భరోసా కల్పించాలని. బాధిత కుటుంబాలకు 50 లక్షల ఎక్స్ గ్రేషియా ఇచ్చి న్యాయం చేయాలని అన్నారు. 'కాశ్మీర్‌లో అంతా బాగుంది..శాంతిభద్రతలను భేషుగ్గా పునరుద్ధరించాం' అంటూ ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేస్తున్న ప్రచారమంటూ పచ్చి బూటకమని ఈ ఉగ్రవాద దాడి తెలియజేస్తోందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం సమయాన్ని వృధా చేయకుండా జమ్ముకాశ్మీర్ ప్రజల సమస్యలకు రాజకీయ పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# జీగురు ఓదెలు సంస్మరణ సభలో ఎమ్మెల్యే విజ్జన్న...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం




పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొలనూరు గ్రామంలోని వారి స్వగృహంలో సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ సుల్తానాబాద్, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి అవగాహన కల్పించారు, శరీర దాత జీగురు ఓదెలు జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు ఫ్రీజర్ బాక్స్ ను ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ఆవిష్కరించి కొలనూరు గ్రామ పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,, కీ.శే.జీగురు ఓదెలు శరీర దాన ఆశయాన్ని నెరవేర్చిన భార్య కనకలక్ష్మి, కుమారులు కోడండ్లు నాగయ్య మాలతి, అయిలయ్య అరుణ, రవీందర్ కళ్యాణి, రాంచందర్ కుమారి, అల్లుడు కుమార్తె లక్ష్మీ రమేష్ మరియు మనుమలు మనుమరాండ్లకు అభినందనలు తెలిపారు అతిథులుగా వచ్చిన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నలిమెల భాస్కర్, కవులు అన్నవరం దేవేందర్, బుర్ర తిరుపతి, మాజీ ఓదెల సర్పంచ్ ఆకుల మహేందర్ కొలనూరు కాంగ్రెస్ ఇన్చార్జి బైరి రవి. మాజీ జడ్పీటీసీ గంట రాములు శరీర దాతకు నివాళులు అర్పించి కుటుంబానికి అభినందనలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ఓదెల మండలం అధ్యక్షులు డాక్టర్ వేణు, కార్యదర్శి క్యాతం మల్లేశం పాల్గొన్నారు.

# డ్రగ్స్ వినియోగం ప్రాణాంతకం

సూర్యాపేటలో డ్రగ్స్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్న
సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్
ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 24)సూర్యాపేట




: డ్రగ్స్, ధూమపానం, మద్యం, వినియోగం ప్రాణాంతకమని ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ, సమాజంలో మార్పులు తీసుకురావడానికి తన వంతు గా కృషి చేస్తున్నట్లు సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ గురువారం తెలిపారు. జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సముదాయం వద్ద దినసరి కూలీలకు విస్తృతంగా మైకు ద్వారా ప్రచారం చేస్తూ, కరపత్రాలు పంపిణీ చేస్తూ, బ్యానర్ తో నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అనే నినాదంతో అవగాహన కల్పించి మాట్లాడారు. ధూమపానం, మద్యపానం, మాదక ద్రవ్యాలు, ప్రమాదకరమని వాటి నిర్మూలించాలని విస్తృతంగా ఇటీవల జరిగిన దురాజ్ పల్లి లింగమంతుల స్వామి జాతరలో, మేళ్లచెరువు స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి, సమ్మక్క సారక్క జాతరలో ప్రచారం నిర్వహించారు. డ్రగ్స్ వాడకం వలన ఇటీవలి కాలంలో ఎంతో మంది అనారోగ్యానికి గురై ఎంతోమంది మరణిస్తున్నారని చెప్పారు. వీటి వలన యువత పెడదారిన పడుతున్నారని వారిలో మార్పు రావడానికి తన వంతుగా కృషి చేస్తున్నానని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

# జాతీయ రహదారి నిర్మాణం పై సమీక్ష నిర్వహించిన...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం






వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణ పనులను సకాలంలో చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో జరుగుతున్న జాతీయ రహదారి సి.ఎన్.జి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి నిర్మాణం పై సమీక్ష నిర్వహించారు. వరంగల్ మంచిర్యాల మధ్య 4 వరుసల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణం పనులు సకాలంలో చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. జాతీయ రహదారికి సంబంధించి భూసేకరణ పనులు పూర్తి చేశామని, పెండింగ్ చెల్లింపులు ఎక్కడైనా ఉంటే వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం మంథనిలో నూతనంగా 50 పడకల ఆసుపత్రి నిర్మించేందుకు ఎంపిక చేసిన స్థలంలో ఉన్న పాత డీఈ ఇరిగేషన్ కార్యాలయము, ఇతర కార్యాలయాలు, అనువైన చోటికి తరలించే పనులను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణానికి భూమి త్వరగా అందించాలని అధికారులకు తెలిపారు. పాత డీఈ ఇరిగేషన్ కార్యాలయాన్ని మరో చోటుకి తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉగ్రవాద దాడులకు నిరసనగా న్యాయవాదుల ర్యాలీ

ప్రజా గొంతుక న్యూస్ ( జమ్మికుంట ప్రతినిధి) రాజు యాదవ్

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గంలో ఇటీవల ఉగ్రవాదులు చేసిన హింసాత్మక దాడిని నిరసిస్తూ, కరీంనగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు గురువారం ర్యాలీ నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజ్ నేతృత్వంలో న్యాయవాదులు విధులను బహిష్కరించి నల్ల బ్యాడ్జీలు ధరించి జిల్లా కోర్టు నుంచి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు నినాదాలతో ర్యాలీగా వెళ్లారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, పర్యాటకులపై జరిగిన ఈ దాడి దేశ ప్రతిష్టను దిగజార్చే చర్యగా ఉందని, భిన్నత్వంలో ఏకత్వంతో జీవించే భారతీయ ప్రజల మధ్య సామరస్యాన్ని దెబ్బతీసే ప్రయత్నమని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదంపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చనిపోయిన వారి కుటుంబాలకు సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కందుల అరుణ్ కుమార్, సభ్యులు బాస సత్యనారాయణ, కొరివి వేణుగోపాల్, పాక సజన్ కుమార్, కుసుంబ కృష్ణ రావు, కోమల ఆంజనేయులు, కల్లెపెల్లి లక్ష్మయ్య, చిలువేరు విక్రమ్ ,హర్జిత్ సింగ్, గోపాల్ రెడ్డి, ప్రభాకర్, రాజేశ్వర్ రావు, బేతి మహేందర్ రెడ్డి, శ్రావణ్, జి. శ్రీనివాస్, కిరణ్ కుమార్, రమేశ్ , గణేశ్, గంగాధర్, నరసింహారెడ్డి , శ్రీనివాస్ లతో పాటు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



## మేకల నాగిరెడ్డికి నివాళులర్పించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు

గుర్రంపోడు మండల కేంద్ర పరిధిలోని వద్దిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మేకల నాగిరెడ్డి నెలరోజుల క్రిందట అకాల మరణం చెందాడు.గురువారం మేకల నాగిరెడ్డి ప్రధమ నెల మాసికం సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి వద్దిరెడ్డిగూడెం గ్రామానికి వెళ్లి మేకల నాగిరెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వేముల యాదయ్య, కూనూరి సైదిరెడ్డి,మేకల కోటిరెడ్డి, నాగిరెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా డైయిరీ లో భూములు కోల్పోయిన వారికి పరిష్కారం చూపించండి

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి మంద అశోక్





ఇది ఒక్కరి సమస్య కాదు రైతులందరి సమస్యఇందిరా డైయిరీ భూ సమస్యపై ఆర్డీవోకు తెలియజేసిన మాజీ జెడ్పీటిసి బానోత్ కొండ మండల కేంద్రంలో ఇందిరా డైరీ నిర్మాణంలో భాగంగా పేద ప్రజలు భూ సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములను ఇందిరా డైరీ నిర్మాణం కింద మరల ప్రభుత్వం తీసుకోవడం జరిగిందని, ఈ తరుణంలో సాగు చేస్తున్న భూములను తిరిగి ప్రభుత్వం తీసుకోవడం వల్ల అక్కడ భూమి కోల్పోయిన నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి వారికి వెంటనే ఈ భూభారతి చట్టం ద్వారా సమస్యలు పరిష్కారం చేయాలని, లేదా ఇందిరా డైయిరీ నిర్మాణం చేపడితే సంతోషమని, అలాంటివారికి ఇందిరా డైరీ కింద భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించే విధంగా కృషి చేయాలని బోనకల్ మండల కేంద్రంలో జరిగిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో ఖమ్మం ఆర్డీవో గరిడి నరసరావును బోనకల్ మాజీ జెడ్పీటిసి బానోత్ కొండ కోరారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రస్తుతం డిప్యూటీ సీఎం గా ఉన్న భట్టి విక్రమార్క నాడు డిప్యూటీ స్పీకర్ గా ఉన్నప్పుడు ఇందిరా డైరీ నిర్మాణానికి అక్కడ శంకుస్థాపన చేశారని తరువాత ప్రభుత్వం మారడంతో ఇందిరా డైరీ నిర్మాణానికి చేసిన శంకుస్థాపన మరుగున పడిందని, నాడు భూములు కోల్పోయిన నిరుపేదలు మా భూములు లాక్కుంటే మేము ఎలా బతకాలని నాటి డిప్యూటీ స్పీకర్ భట్టి విక్రమార్కను కోరగా భూములు కోల్పోయిన వారు కలత చెందవద్దని వారికి నష్టపరిహారం తో పాటు ఇందిరా డైయిరీలో భూములు కోల్పోయిన వారికి ఇంటికో ఉద్యోగం ఇచ్చే విధంగా కృషి చేస్తానని నాడు భూములు కోల్పోయిన నిరుపేదలకు నాటి డిప్యూటీ స్పీకర్ నేటి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నాటి కలెక్టర్ నరేష్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కానీ నేడు ఆ పొలాల్లో రైతులు వరి పంట సాగుచేసు కుంటూ ఎకరానికి 35 నుండి 40 బస్తాల వరకు వరి పంటను పండిస్తున్నారు. అయితే ఆ పొలాలు ఆన్లైన్లో ప్రభుత్వ భూములుగా చూపిస్తున్నాయన్నారు. ఇది ఒకరి సమస్య కాదని రైతులందరి సమస్య అని అందుకే వెంటనే వారికి న్యాయం జరిగేలా చూడాలని ఆర్డీవోను ముక్తకంఠంతో కోరారు. మరల నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగానే అక్కడ ఇందిరా డైరీ నిర్మాణం చేపట్టాలని హద్దులు వేయడంతో భూములు సాగు చేసుకుంటున్న నిరుపేదలు తీవ్ర నిరాశకు గురవుతున్నారన్నారు వెంటనే వారికి నష్టపరిహారం అందజేసే విధంగా కృషి చేయాలని మాజీ జెడ్పీటిసి బానోత్ కొండ జిల్లా అధికారులను కోరారు.



## బాధితులకు ఆదివాసి మహిళా చైతన్య శక్తి చేయూత

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

పర్ణశాల పంచాయతీ పరిధిలోని పిరాయిగూడెం అగ్నిప్రమాద బాధితులకు ఆదివాసి మహిళా చైతన్య శక్తి భద్రాచలం వారి ఆధ్వర్యంలో 12,000 ఆర్థిక సహాయంతో పాటుగా నిత్యవసర సరుకులను అందజేశారు. గురువారం పిరాయిగూడెం గ్రామాన్ని ఆదివాసి మహిళా చైతన్య శక్తి భద్రాచలం అధ్యక్షులు అనసూయ, ప్రధాన కార్యదర్శి అరుణ సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో సేకరించిన 12 వేల రూపాయల నగదు తో పాటుగా 25 కేజీల బియ్యం, వంట పాత్రలు , గిన్నెలు చీరలు, అగ్ని ప్రమాద బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సబ్కా అరుణ, ఎస్ ఆశాలత, పూసం సౌందర్య వేణి, అపక సుశీల, కే సాయమ్మ, వాగే రాజేశ్వరి , దేవరాజ్, కోరం మురళి అగ్ని ప్రమాదం బాధితులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి నగదు అందజేత

ప్రజా గొంతుక ఎలిగేడు

ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామంలో గురువారం నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి స్వర్గీయ బుర్ర కొండయ్య గౌడ్ జ్ఞాపకార్థం వారి కుమారులు బుర్ర జగదీశ్వర్ గౌడ్ వీరస్వామి గౌడ్ ఆంజనేయులు గౌడ్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి 33,000 వేల 300 వందల 33 పైసలు, ఎలిగేడు గౌడ సంఘం నాయకులు అడ్డగుంట శ్రీనివాస్ రంగు శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా నర్సాపూర్ గౌడ సంఘం అధ్యక్షులు పల్లెర్ల వెంకటయ్య ఉపాధ్యక్షుడు బుర్ర సదానందం లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు....






## పైడి మడుగు లో ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల మండలం పైడి మడుగు గ్రామం లో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని పైడిమడుగు గ్రామ కార్యదర్శి పడాల శేఖర్ ను గ్రామ యువకులు సన్మానించారు.పైడిమడుగు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తు అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్న పంచాయతీ కార్యదర్శి శేఖర్ కి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మరిపెల్లి జనార్ధన్, దుంపల అశోక్, మ్యాకల శ్రీనివాస్,దుంపల రమేష్, గాజర్ల సత్యం గౌడ్ ,తోకల రవి,అంగన్వాడీ టీచర్స్ ,ఆశా వర్కర్స్,ఏఎన్ఎం,గ్రామ సేవకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాతృ మరణాలపై సమీక్ష సమావేశం..డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

పెద్దపల్లి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయంలో మాతృ మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశమునకు డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి, చైర్ పర్సన్ గా నిర్వహించారు. జిల్లాలో జరిగిన రెండు మాతృ మరణాలు ఒకటి యు పి ఎచ్ సి, అడ్డగుంటపల్లి , మరొకటి పి హెచ్ సి రాఘవాపూర్ పరిధి కి చెందినవి. ఆ మాతృ మరణాల కారణాలపై స్థానిక సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. మాత్రం మరణాలు నివారించుటకు గర్భిణీ స్త్రీలను ఎర్లీ రిజిస్ట్రేషన్ చేయుట, నాలుగు ఏ.ఎన్. సి పరీక్షలను చేయించడం, బర్త్ ప్లానింగ్ చేయడం మరియు హైరిస్క్ గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి తగిన చికిత్స లను ఆస్పత్రి యందు అందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమములో డాక్టర్ వాణిశ్రీ ప్రోగ్రాం అధికారి, గైనకాలజిస్ట్ లు డాక్టర్ సదానందం, డాక్టర్ స్రవంతి, డాక్టర్ శ్రీదేవి, సంబందిత వైద్యాధికారులు డాక్టర్ మమత, డాక్టర్ మాణికేశ్వర్ రెడ్డి, శ్రీమతి వి. జమున, నర్సింగ్ సూపరింటెండెంట్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## ఏఐవైఎఫ్ మహాసభలను జయప్రదం చేయండి

ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్

ఈ నెల 29 యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో జరిగే అఖిల భారత యువజన సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా రెండవ మహాసభను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కొండూరి వెంకటేష్ అన్నారు.గురువారం చౌటుప్పల్ లో మహాసభ కరపత్రాలను ఆవిష్కరించడం జరిగినది. ఆయన మాట్లాడుతూ జిల్లాల్లోని 17 మండలాలు నుండి దాదాపు 300 పైచిలుకు యువజన ప్రతినిధులు పాల్గొంటారని గుట్ట పట్టణలో మహాసభల ప్రదర్శన ర్యాలీ నిర్వహిస్తామని జిల్లా నలుమూలల నుండి యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.జిల్లాలో సమగ్ర యువజన విధానం అమలు కొరకై విద్య ఉపాధి అవకాశాలు మెరుగు కొరకై పరిశ్రమలలో స్థానిక యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పనకై ఉద్యమ కార్యాచరనలను రూపొందిస్తామని అన్నారు.యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాలు గుర్తించాలని ముఖ్యంగా ఆన్లైన్ బెట్టింగ్ మత్తు పదార్థాలను నిషేధించి యువకుల్ని సక్రమ మార్గంలో నడిపించేలా తోడ్పడాలని పేర్కొన్నారు.ప్రగతిశీల, అభ్యుదయ భావాలు,దేశభక్తి లౌకిక ప్రజాస్వామ్య ఆలోచనలను పెంపొందించడానికి ఏఐవైఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు గుండెబోయిన భాస్కర్ బద్దుల సాయి తేజ దాసరి మనోహర్ నీళ్ల రాఘవ్ బరిగల వేణు సాయి తదితరులు పాల్గొన్నారు.





## పహల్గాం మృతులకు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 24)సూర్యాపేట: జమ్ము కాశ్మీర్ లోని పహల్గాం లో జరిగిన ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ సూర్యాపేట జిల్లా జర్నలిస్టుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం రాత్రి కొవ్వొత్తులతో రైతు బజార్, అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి వాణిజ్య భవన్ వరకు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీని చేపట్టారు. అనంతరం పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ పాక్ కవింపు చర్యలకు భారతదేశం భయపడేది లేదని, పాక్ పేరిత ఉగ్రవాద చర్యలకు పాల్పడిన వారిపై తక్షణమే ప్రపంచ దేశాలు స్పందించి పాకిస్తాన్ ను ప్రపంచ పటంలోని కనుమరుగయ్యేవరకు తుది మట్టించాలన్నారు. ఇలాంటి చర్యలు జరిగినప్పుడు దేశం మొత్తం ఏకతాటిపై ఉండాలన్నారు. దేశంలో హిందూ,ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, పార్షియన్ తారతమ్యాలు లేకుండా ముక్తకంఠంతో మనమంతా భారతీయులం అనే నినాదంపై ఒకటై ఉండి పాకిస్తాన్ పిరికి చర్యలకు భారతదేశం భయపడదనే సంకేతం ప్రపంచ దేశాలకు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో టీవీ9 శేఖర్, ఐతబోయిన రాంబాబు గౌడ్, బంటు కృష్ణ, బుక్క రాంబాబు, గుణగంటి సురేష్ గౌడ్, పాల్వాయి జానయ్య, రాపర్తి మహేష్ గౌడ్, శీగ సురేష్ గౌడ్, విజయ్, రామకృష్ణ గౌడ్, ఎరుకల సైదులు గౌడ్, ఉయ్యాల నరసయ్య గౌడ్, దుర్గం బాలు, మాదూరి బ్రహ్మాచారి, దోసపాటి అజయ్ గౌడ్ ,మామిడి శ్రావణ్, (బాచి) పుట్ట రాంబాబు, పడిసిరి వెంకట్, జహీర్, రామచంద్ర రాజు, మల్లికార్జున్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గాజుల ఆంజనేయులు జన్మదిన

ప్రజా గొంతుక ఏప్రిల్ 24 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ




దేవరకొండ పట్టణ పద్మశాలి ముద్దుబిడ్డ ప్రముఖ న్యాయవాది బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గాజుల ఆంజనేయులు జన్మదిన సందర్భంగా కోదండ రామాలయం దేవాలయ అధ్యక్షుడు. పుట్టినరోజు నాడు తెలంగాణ తల్లి విగ్రహం ముందు ఘనంగా కేకు కట్ చేసి శుభాకాంక్షలు చెప్పిన బిఆర్ఎస్ నాయకులు సన్మానం చేసినారు. బిఆర్ఎస్ నాయకులు మాకం చంద్రమౌళి సీఎం మహమ్మద్ నజీర్, నల్ల గాసు సత్యనారాయణ, మహమ్మద్ ఇలియాస్ పటేల్, రామావత్ రమేష్ నాయక్, గండూరి లక్ష్మణ్, ఎండి రిజ్వాన్, ఎండి బాబా, ఎండి అక్రమ్, లె%శీ%డాల లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య



శేరిలింగంపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 24 (ప్రజాగొంతుక) : దేశ సరిహద్దు జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు చేసిన దాడి పిరికిపంద చర్య అని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. సగర సంఘం ఆధ్వర్యంలో గచ్చిబౌలి అంజయ్య నగర్ లో ఉగ్ర దాడులను నిరసిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తూ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శించారు. కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించిన అనంతరం తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ నరమేధం సృష్టిస్తున్న ఉగ్రవాద సంస్థలను ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ ను ప్రపంచ దేశాలు ఏకాకిని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. 28 మంది పర్యాటకులను అతి దారుణంగా కాల్చి చంపి నర మేధం సృష్టించిన పాకిస్తాన్ తో భవిష్యత్తులో దౌత్య సంబంధాలను పెట్టుకోవద్దని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఉగ్రవాద సంస్థలను ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ ప్రభుత్వానికి భారతదేశం ఏ విధంగా కూడా సహకరించకూడదని అభిప్రాయపడ్డారు. ప్యాంట్లు విడిపించి మరీ హిందువులను గుర్తించి చంపడం అనేది ఈ దేశంలో ఉన్న హిందువులందరూ కూడా గ్రహించి ఇప్పటికైనా జాగృతం కావలసిన అవసరం ఉందని తెలియజేశారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలకు సహకరించే వ్యక్తులను గుర్తించి దేశం నుంచి తరిమేయాలని డిమాండ్ చేశారు. పాకిస్తాన్ ఉగ్రవాదుల పై చేపట్టే ఎలాంటి కఠినమైన చర్యలకైన తమ సమాజం కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణంగా మద్దతు తెలుపుతుందని ప్రకటించారు. అంజయ్య నగర్ సగర సంఘం అధ్యక్షులు చెన్నయ్య సగర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంజనేయులు సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకట్ రాములు సగర, కోశాధికారి దిండి రామస్వామి సగర, గ్రేటర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రం శెట్టి సీతారాం సగర, సగర సంఘం అంజయ్య నగర్ ప్రధాన కార్యదర్శి గడ్డపార రవీందర్ సగర, కోశాధికారి రవికుమార్ సగర, రాష్ట్ర మహిళా సంఘం కార్యనిర్వాక కార్యదర్శి చంద్రకళ సగర, అంజయ్య నగర్ మహిళా సంఘం అధ్యక్షురాలు సిహెచ్ రాధా సగర, సంఘం సీనియర్ నాయకులు గౌని మన్యంకొండ సగర, అంజయ్య నగర్ యువజన సంఘం అధ్యక్షులు కెపి వెంకటేష్ సగర, ప్రధాన కార్యదర్శి గౌని సత్యం సగర తదితరులు పాల్గొన్నారు.




# భయంకరమైన ఉగ్రదాడిని కండిస్తున్నాం

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 24 (ప్రజాగొంతుక ) : ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వాళ్ళ ఆత్మకు శాంతి చేకూరాలని చందనగర్ డివిజన్ అంబేద్కర్ విగ్రహం నుండి గాంధీ చౌరస్తా తిరిగి అంబేద్కర్ విగ్రహం వరకు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో చందనగర్ డివిజన్ నాయకులు కట్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమంలో ఎంబిసి చైర్మన్ జేరిపేటి జైపాల్ , కార్పొరేటర్ పూజిత గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,మహిళ నాయకులు, అధ్యక్షులతో కలిసి పాల్గొని ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించరు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు ప్రాంతాల నుండి కాశ్మీర్ సందర్శనకు వచ్చిన వారిని ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్య అని విచారం వ్యక్తం చేస్తూ..ఉగ్రవాదుల చర్యను ఖండించారు.ఈ కార్యక్రమంలో నాయకులు,మహిళ అధ్యక్షులు, నాయకులు,డివిజన్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..





# ఉపాధి హామీ పని ప్రదేశంలో సందర్శించిన ఎల్లాపూర్ కార్యదర్శి నవీన్.

ప్రజా గొంతుక(పాపన్నపేట ఏప్రిల్ 24)గురువారం రోజు ఎల్లపూర్ గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశం ను ఎల్లాపూర్ గ్రామ కార్యదర్శి నవీన్ సందర్శించడం జరిగింది. మరియు వారికి వాటర్ క్యాన్ల ద్వారా నీటి వసతి కల్పిచడం జరిగింది. ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. మరియు పనికి సంబంధించిన కొలతలకు సంబంధించిన ఫ్లెక్సీ ని పని ప్రదేశంలో ఏర్పాటు చేసి వారికి కొలతల గురించి అవగాహన కల్పించడం జరిగింది.




# ముస్లిం మైనార్టీ బృందం ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్జమ్మూ కాశ్మీర్ పహాల్గాంలో ఉగ్రమూకల దాడిని ఖండిస్తూ శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని బంగారు గడ్డ నుండి కోవత్తులతో ర్యాలీగా వస్తూ నిరసన వ్యక్తం చేశారు ముస్లిం,మైనారిటీ సోదరులు. అమరులకు మద్దతుగా పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ,అలాగే దాడిలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ప్రశాంతంగా ఉన్న జమ్మూ కాశ్మీర్‌లో మతం ముసుగులో దాడి చేయడం కరెక్ట్ కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాబా షరీఫ్, షాదీఖానా చైర్మన్ కరీం, వహీద్, భాయ్, కమురు, చాంద్ పాషా, అజ్జు, సయ్యద్ ఖదీర్, ఖదీర్ షేక్, ఇమామ్ కమ్రుద్దీన్, ఖలీల్, రహీం, సయ్యద్ అలీ, సమీర్, హర్షద్, తదితర మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# చర్ల బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ.






ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ అయినవోలు పవన్ అధ్వర్యంలో ఈ నెల 27న వరంగల్ లో జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని చర్ల టౌన్ లో భారీ బైక్ ర్యాలీ లో చలో చలో వరంగల్ జై తెలంగాణ జై కేసీఆర్ నినాదాలతో ఈ నెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు చర్ల మండలం నుండి వందలాదిగా ప్రజలు సభకు విచ్చేసి సభను విజయవంతం చేయాలని చర్ల టౌన్ లో బైక్ ర్యాలీ నిర్వహించారు అనంతరం పార్టీ కార్యాలయం వద్ద ఛలో వరంగల్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్యక్షులు సోయం రాజారావు ,మాజీ ఎంపీపీలు కోదండరామయ్య, సోయం కృష్ణవేణి ,పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కోంభతిని, రాంబాబు, బీసీ సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు ,ఎస్టీ సెల్ అధ్యక్షులు తుర్రం రవికుమార్, మహిళా ఉపాధ్యక్షురాలు కుప్పల సౌజన్య, పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్ ,పోలిన రామచంద్రరావు, దినసరపు భాస్కర్ రెడ్డి ,పంజా రాజు, కాకి అనిల్, తోటమల్ల రవి ,తడికల బుల్లేబ్బాయి, సంతపూరి సతీష్, పోలూరి సుజాత ,కూర సుజాత, వేములవాడ కృష్ణ ,పాగా రాంప్రసాద్, తడికల రమేష్, గాదంశెట్టి కిషోర్ కుకడపు సాయి సృజన్, ఎడ్ల రామదాసు, కొంగూరి సోమరాజు ,తడికల చంద్రశేఖర్, బట్ట కొమరయ్య, సిద్ధి సంతోష్, బంటు వేంకటేశ్వరరావు, ఆర్ఎంపి రాజు, బిక్షం, గుమ్మల నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# ఆధైర్య పడవద్దు ఆపదలో అండగా ఉంటా

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం గత కొన్ని సంవత్సరాలుగా జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, పోచన్నపేట గ్రామంలో పలు నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, ఆర్థిక సాయం అందిస్తున్న సామాజికవేత్త, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోతుల రాములు యాదవ్ మరో కుటుంబానికి అండగా నిలిచారు.పోచన్నపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన కొప్పు యాదమ్మ కుటుంబాని పరామర్శించి, నేనున్నానని మనోధైర్యాన్ని నింపి, ఆర్థిక సహాయం గా పోతుల రాములు యాదవ్ 5000 రూపాయలు అందజేయడం జరిగింది. ఆ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అడగకుండానే ఇంటికి వచ్చి ఆర్థిక సాయం అందించిన పోతుల రాములు యాదవ్ కు ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటామని తెలియజేశారు.ఈ సందర్భంగా రామచంద్రం, కో క్కలకొండబాబు, వస్పరి నర్సింలు ,రేణిగుంట సత్యనారాయణ ,మామిడి ఐలయ్య ,శ్రీపతి అనిల్ ,లింగయ్య, నర్సింగపేలేష్ ,సిద్దయ్య ,యాదయ్య ,రవి, తదితరులు పాల్గొన్నారు

# స్టేట్ సెకండ్ ర్యాంకు సాధించిన బచ్చన్నపేట ఆణిముత్యం


TELANGANA BOARD OF INTERMEDIATE EDUCATION, HYDERABAD
Intermediate Public Examination, MARCH-2025, First Year (Gener
Memorandum of Marks

| | |
|---|---|
| UMBER | 2558139604 |
| | PULIGILLA SRIJA |
| NAME | PULIGILLA KANAKAIAH |
| S NAME | PULIGILLA LALITHA |
| LEGE CODE | 58/ 58391 CAT : 1 COM : 10 |
| | FEMALE MEDIUM : ENGLISH PH CODE : - |

| SUBJECT | PART-I ENGLISH THEORY | PART-I ENGLISH PRACTICAL | PART-II SANSKRIT | BOTANY | ZOOLOGY | PHYSICS | CHI |
|---|---|---|---|---|---|---|---|
| Max Marks | 80 | 20 | 100 | 60 | 60 | 60 | |
| Marks Secured | 78 P | 20 P | 99 P | 60 P | 60 P | 60 P | |

TOTAL: 437 GRAND TOTAL : (in words) "FOUR""THREE"""SEVEN"
Exam:Qualified
RESULT: A GRADE DATE: 22-04-20
NOTE:

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం పట్టుదల, కృషి, మరియు లక్ష్యసాధనకి నిదర్శనంగా నిలిచిన విద్యార్థిని పులిగిల్ల శ్రీజ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో అసాధారణ ప్రతిభను ప్రదర్శిస్తూ 440కి 437 మార్కులతో రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంక్ సాధించి, తన స్వగ్రామమైన బచ్చన్నపేట కు గర్వకారణంగా నిలిచింది. బైపిసి గ్రూపులో ఈ అద్భుత విజయాన్ని సాధించిన పులిగిల్ల కనకయ్య లలిత కుమార్తె పులిగిల్ల శ్రీజ.గ్రామస్తులు, బంధువులు, ఉపాధ్యాయులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ, పులిగిల్ల శ్రీజ మరింత ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో ఎదగాలి" అని ఆకాంక్షిస్తున్నారు.విద్యారంగంలో ఇలా మెరుగైన ప్రతిభ చూపించి, గ్రామానికి పేరు తెచ్చిన పులిగిల్ల శ్రీజ భవిష్యత్తులో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు అభినందించారు.




# భూ భారతి చట్టం రైతుల హక్కులను కాపాడే చట్టం



ప్రజా గొంతుక ఏప్రిల్ 24 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధిములకలపల్లి:మండల కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగహన సదస్సులో జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్.తో కలిసి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అధికారులు రైతులకు వివరించారు.అనంతరం ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ.ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని,వాటి ద్వారా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని ఇప్పుడు అలాంటి సమస్యలు తాలేత్తకుండా రైతుల సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తెచ్చినట్లు వెల్లడించారు.ధరణి వల్ల పేద రైతులకు న్యాయం జరగలేదని,కేవలం భూస్వాములకే లాభం జరిగిందని తెలిపారు.ఇప్పుడు పేద రైతులకు న్యాయం జరిగే విధంగా అత్యంత పారదర్శకంగా రైతుల సమస్యల పరిష్కారానికి ధరణి కంటే మెరుగైన చట్టం.భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని వెల్లడించారు.రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10 లక్షల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు.అలాగే పార్ట్ బీ 18 లక్షల ఎకరాలకు సంబందించిన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అవకాశం లభిస్తుందని అన్నారు.భూ విస్తీర్ణంలో మార్పులు,మిస్సింగ్ సర్వే నంబర్,సవరణలు లాంటి ప్రతి సమస్యకి మీ సేవ ద్వారా కాకుండా స్వయంగా దరఖాస్తు చేసుకునేలా భూ భారతి పోర్టల్ రూపొందించినట్లు తెలిపారు.ప్రతి వ్యక్తి ఆధార్ ఉన్నట్లుగా ప్రతి భూమికి భూదార్ అనే యూనిక్ నంబర్ ఇచ్చి సరిహద్దులు నిర్ణయించి సర్వే మ్యాప్ ని భూ భారతి పోర్టల్ లో అప్‌డేట్ చేయనున్నట్లు చెప్పారు.ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా పొందవచ్చు అని అన్నారు.జూన్ 2 నుండి ఆన్ లైన్ లో భూభారతి చట్టం రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి రానున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీవో,తహసీల్దార్ గుడ్ల పుల్లారావు,ఎంపీడీఓ రేవతి,ఏడిఏ రవి కుమార్,ఏవో అరుణ్ బాబు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్,మండల నాయకులు,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు,గ్రామ నాయకులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాయికల్ మండల ఆర్.ఎం.పి పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో నివాళులు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్జమ్మూ కాశ్మీర్ పహాల్గం లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాదుల దాడిలో 20 మందికి పైగా మృతి చెందడం జరిగింది ఇది చాలా బాధాకరం అలాగే కాల్పుల్లో గాయపడిన వారు కూడా చాలా మంది ఉన్నారు వారు కూడా త్వరగా కోలుకోవాలని అలాగే మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని రాయికల్ మండల ఆర్ఎంపి పీఎంపీ మండల అధ్యక్షులు చెలిమెల మల్లేశం అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రొట్టె శ్రీధర్ ,క్యాషియర్ మహ్మద్ సమీర్,గౌరవ అధ్యక్షులు కట్కాం శ్రీనివాస్,గౌరవ సలహా దారులు పిప్పోజి మహేందర్ బాబు,కార్యవర్గ సభ్యులు బైరీ సుకేశ్, అస్లాం,దాసరి గంగాధర్,కట్కంశివకుమార్,పరిపెల్లిమహేష్,రొండ్లరాజేశం,మోరశంకర్,వెంకటస్వామి,రామ కృష్ణ,మామిడాల రాజేష్,బొమ్మకంటి అనిల్ కుమార్,తదితరులు పాల్గొన్నారు



## ఉగ్రదాడి.. అమానవీయ చర్య


శేరిలింగంపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 24 (ప్రజాగొంతుక) : కశ్మీర్ ఉగ్రదాడిలో అసువులు బాసిన పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ మియాపూర్, హాఫీజ్ పెట్ డివిజన్ ల బీజేపీ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, కైతాపురం జితేందర్ ల ఆధ్వర్యంలో మియాపూర్ మెయిన్ రోడ్డు నుండి హాఫీజ్ పెట్ రోడ్డు అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. , జమ్మూ కాశ్మీర్ పహల్గావ్ లో టెర్రరిస్టులు జరిపిన కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కోసం బిజెపి నాయకులు చేతికి నల్ల రిబ్బన్స్ కట్టుకొని జాతీయ జెండా పట్టుకొని పాకిస్తాన్ టెర్రరిస్టులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కొవ్వొత్తుల ర్యాలీలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ , హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంత్ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో... చెరువు వద్ద ఏర్పాటు చేసిన గేట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ




శేరిలింగంపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 24 (ప్రజాగొంతుక) : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ప్రశాంత్ హిల్స్ కాలనీలో గల కుమ్మరి కుంట చెరువు సుందరికరణలో భాగంగా ప్రశాంత్ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెరువు గేట్ ను ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ అరెకపూడి గాంధీ మాట్లాడుతూ ప్రశాంత్ హిల్స్ కాలనీ వాసుల కృషి అభినందనియమని , కాలనీ వాసులు సమిష్టి కృషితో చెరువు ను పరిశు భ్రంగా ఉంచుకొని , గేట్ ను ఏర్పాటు చేసుకోవడం హర్షించదగిన విషయమని అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ని 64 చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, చెరువుల సుందరికరణ తో స్వచ్ఛమైన జలకళ తో గ్రామీణ వాతావరణం నెలకొల్పడమే నా ధ్యేయంగా పని చేస్తున్నానని ఎమ్మెల్యే గాంధీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రశాంత్ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జగదీష్, శేఖర్ రెడ్డి, ప్రభాకర్ , రాజు, పద్మ ,అమర్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి టి యు జెఎసి జిల్లా అధ్యక్షులుగా మట్ట రాజన్న నియామకం


తెలంగాణ ఉద్యమకారుల జెఏసి
TELANGANA UDHYAMAKARULA JAC

Date: 24/4/25

Nominated & Appointed Letter

This is to certify that Sri Matta Rajaiah S/o Late Nampally R/o Kamanpur(V) Kamanpur(M) Peddapalli District appoint as TUJAC District Incharge and President of District TUJAC. He is authorised to form Mandal and District Committees of TUJAC.

All the best,

(SULTAN YADAGIRI) Chairman TUJAC

T. PRAFUL-RAM REDDY Secretary General TUJAC

Chandrann Prasad Treasurer TUJAC

St No. 7, New Bakaram, Gandhinagar, Hyderabad-500080, Telangana.

హైదరాబాద్ ఏప్రిల్ 24 ప్రజా గొంతుక డెస్క్ పెద్దపల్లి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులుగా మట్ట రాజన్నను నియమిస్తూ అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శిగా కలదర్ రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి సెక్రటరీ జనరల్ ప్రఫోల్ రాంరెడ్డి. చంద్రన్న ప్రసాద్ గురువారం నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా మట్ట రాజన్న కళాధర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమకారులకు న్యాయం జరిగేంతవరకు టి యు జేఏసీ.లో.పనిచేస్తామని వారన్నారు.

# భారత్ దెబ్బకు మొదలైన పాకిస్తాన్ పతనం




ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపహల్గాంలో ఉగ్రవాద దాడి తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల ప్రభావంతో పాకిస్తాన్ స్టాక్ మార్కెట్ ఒక్కసారిగా పతనమైంది. పాకిస్తాన్ స్టాక్ మార్కెట్ కుప్పకూలింది.పాకిస్తాన్ స్టాక్ ఎక్స్చేంజ్ భారీగా పతనమైంది. మార్కెట్ ప్రారంభమైన వెంటనే స్టాక్ సూచీలు క్షీణించాయి. కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత భారత్ పాకిస్తాన్‌పై కఠినమైన నిర్ణయాలు తీసుకుంది.ఈ నేపథ్యంలో పాకిస్తాన్ స్టాక్ మార్కెట్ కుదేలు అయింది. పహల్గాంలో ఉగ్రవాదులు పర్యాటకులపై అత్యంత దారుణంగా కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఈ ఉగ్రదాడిలో 28 మంది మరణించారు. పాక్ ఉగ్రవాదుల దాడి తర్వాత భారత ప్రభుత్వం దయాది దేశం విషయంలో కఠినమైన చర్యలు చేపట్టింది.దాంతో పాకిస్తాన్ స్టాక్ మార్కెట్ ప్రారంభమైన వెంటనే కుప్పకూలింది. పాకిస్తాన్ స్టాక్ ఎక్స్చేంజ్ ( పి.ఎస్.ఎక్స్) గురువారం ప్రారంభ వాణిజ్యంలో భారీ పత నాన్ని నమోదు చేసింది. ఈరోజు ప్రారంభ ట్రేడింగ్‌లో పాకిస్తాన్ కె ఎస్ ఈ-100 ఇండెక్స్ 2.12 శాతం (2485.85 పాయింట్లు) క్షీణించి 1,14,740.29 పాయింట్లకు చేరుకుంది.మార్కెట్ ప్రారంభమైన వెంటనే పెట్టుబడిదారులు అమ్మకాలు ప్రారంభించారు. పహల్గాంలో ఉగ్రవాద దాడి తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్తాన్ స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులు భయాం దోళనకు గురయ్యారు.ఏప్రిల్ 24న మార్కెట్ ప్రారంభమైన వెంటనే పెట్టుబడిదారులు భారీగా అమ్మకాలు చేపట్టారు. ఫలితంగా స్టాక్ మార్కెట్లో భయాందోళనలు నెలకొన్నాయి. కాశ్మీర్‌లో ఉగ్రవాద దాడి అనంతరం భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పాకిస్తాన్‌కు వ్యతి రేకంగా అనేక కఠినమైన నిర్ణయాలను ప్రకటించింది.అందులో ప్రధానంగా సింధు జల ఒప్పందాన్ని నిలిపి వేయడం, వాఘా-అట్టారి సరిహద్దును మూసివేయ డం, పాకిస్తాన్ పౌరులకు సార్క్ కింద వీసా మినహా యింపును రద్దు చేయడం వంటివి ఉన్నాయి. పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థకు సింధు నది నీరు చాలా ముఖ్యమైనది.దయాది దేశం ఎక్కువగా ఆ నీటిపై ఆధారపడుతోంది. అంతేకాదు.. పాకిస్థాన్ జిడిపి వృద్ధి అంచనాలను ఐ ఎం ఎఫ్2.6 శాతానికి తగ్గించింది. దీని ప్రభావంతో పాక్ స్టాక్ మార్కెట్ నష్టాల్లో ముగిసింది. ఈరోజు పాక్ స్టాక్ మార్కెట్ అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొంటోంది. కానీ, భారతీయ స్టాక్ మార్కెట్లపై మాత్రం ప్రభావం పెద్దగా పడలేదు.

## ఎరువు తయారీ కేంద్రాన్ని మరియు ఎనిమల్ కేర్ సెంటర్ పరిశీలించిన కోరుట్ల మున్సిపల్ కమిషనర్





ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల కోరుట్ల పురపాలక సంఘంలోని జివిస్ గార్డెన్ దగ్గర గల ఎరువు తయారి కేంద్రాన్ని (కాంపోస్ట్ షెడ్) మరియు ఎనిమల్ కేర్ సెంటర్ ని సందర్శించారు. ఎరువు తయారీ కేంద్రంలో ఇంటి నుంచి వచ్చే తడి చెత్తను మరియు మార్కెట్ నుంచి వచ్చే తడి చెత్త మరియు కూరగాయల నుండి ఎరువు తయారు చేయడం జరుగుతుందినీ తెలిపారు. రైతులు కేజీకి 10/%-% చెల్లించి ఎరువు తీసుకెళ్లవచ్చు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ, మీ ఇంటి నుండి తయారయ్యే వ్యర్థాలు తడి చెత్త, పొడి చెత్త గా వేరు చేసి, తడి చెత్తను ఆకుపచ్చ డబ్బాలో,పొడి చెత్తను నీలిరంగు డబ్బాలో వేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని,తడి చెత్తను కంపోస్ట్ సెంటర్ కు తరలించి ఎరువుగా తయారు చేస్తామనీ,పొడి చెత్తను డి.ఆర్. సి. సి ,,సెంటర్ కు తరలిస్తామని అన్నారు. కావున తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయుటకు కోరుట్ల పట్టణ ప్రజలందరూ సహకరించగలరని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మహేష్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## లబ్ధిదారునికి సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

ప్రజా గొంతుక,చౌడాపూర్:పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం మండల పరిధిలోని హీర్లవాగుతండా కి చెందిన లబ్ధిదారురాలు విస్లవత్ జయ కి వారి ఇంటి దగ్గరికి వెళ్లి 60.000 వేల రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి,మండల అధ్యక్షులు ఏల్పటి అశోక్ కుమార్ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అర్హులైన వారందరికీ సీఎంఆర్ఎఫ్‌తో పాటు,సంక్షేమ పథకాలు అందిస్తామని,అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో రాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

